లక్ష్యం సమస్య మీది..! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినూత్న
కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపథ్యంలో వెనుకబడుతనానికి కారణాలు
ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత
'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా
సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ...
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
జనరల్ మేనేజర్, లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్: 7093410700


ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

లక్ష్యం విలేఖరులు కావలెను లక్ష్యం NEWS
లక్ష్యం దిన పత్రిక 13 వసంతాలు పూర్తిచేసుకొని14 వ వసంతంలో
అడుగిడిన నేపథ్యంలో " తెలుగు రాష్ట్రాల్లో అపార అభిమానం పొంది ఎందరో
పాఠకుల మానస పుత్రికగా వెలుగొందుతున్న లక్ష్యం తెలుగు దిన పత్రికకు"
తెలుగు రాష్ట్రాల్లో జిల్లా వారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
లక్ష్యం మాస పత్రికకు & లక్ష్యం టీవీ కి జిల్లావారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
లక్ష్యం తెలుగు దినపత్రిక
జనరల్ మేనేజర్, లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్: 7093410700

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:307 మంగళవారం 30-12-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily,
Should be filled in Guntur Courts Only

## రెవెన్యూ సేవలు సులభంగా అందాలి...
# సర్వేలో తప్పిదాలు దొర్లకూడదు






- అన్ని దేవాలయాల్లో శ్రీవారి సేవకులు తరహా విధానం
- మెరుగైన ప్రజారోగ్యం కోసం వ్యవసాయ - వైద్యారోగ్య శాఖలు కలిసి పని చేయాలి
- ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖలపై జరిపిన సమీక్షలో సీఎం చంద్రబాబు

**అమరావతి/ వెలగపూడి సచివాలయం, డిసెంబర్ 29 : (లక్ష్యం న్యూస్)**

రాష్ట్రంలోని అన్ని దేవాలయాలు శ్రీవారి సేవకుల తరహా విధానాన్ని అవలంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేవదాయ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. రెవెన్యూ, వ్యవసాయం, పౌరసరఫరాలు, వైద్యారోగ్యం, రవాణా, అగ్నిమాపక, దేవదాయ సహా పలు శాఖల పనితీరుపై చర్చించారు. క్షేత్ర స్థాయిలో ఆయా శాఖల పనితీరు ఏ విధంగా ఉందనే అంశంపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."రాష్ట్రంలో ఉన్న అన్ని దేవాలయాల్లో స్థానికంగా వాలంటీర్లను నియమించుకోవాలి. శ్రీవారి సేవకుల తరహాలోనే అన్ని దేవాలయాల్లో సేవలు చేసే వారిని గుర్తించాలి. వారి జాబితాను సిద్దం చేయాలి.. వారి సేవలను వినియోగించుకోవాలి. భగవంతుని సేవ చేసేందుకు చాలా మంది భక్తులు ముందుకు వస్తారు. ఇలా ముందుకు వచ్చిన వారిని ప్రోత్సహించండి. శ్రీశైలంలోనూ ఇదే విధానాన్ని కొనసాగిస్తున్నారు. అదే విధంగా పీహెచ్సీలు, అర్బన్ పీహెచ్సీ, సీహెచ్సీలు మొదలుకుని జిల్లా ఆస్పత్రుల్లో మెరుగైన సౌకర్యాలు ఉండాలి. పరిశుభ్రతతో ఉండాలి. కలెక్టర్లు రెగ్యులర్ అంశాలపై ఫోకస్ చేస్తూనే... కీలకమైన శాఖలు, విభాగాలపై మరింత శ్రద్ధ పెట్టాలి. ప్రజలు నిత్యం సందర్శించే ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వాస్పత్రుల్లో క్షేత్ర స్థాయి పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ఉండాలి. రోగాల బారిన పడి వచ్చే వారికి మంచి సేవలు అందించాలి. డాక్టర్లు అందరూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. సర్వేలు చేపట్టే విషయంలో ఎలాంటి తప్పిదాలు జరగకూడదు. సర్వే చేయించుకునే వారు ఇబ్బందులు పడకూడదు. దీన్ని దృష్టిలో పెట్టుకుని రెవెన్యూ యంత్రాంగం పని చేయాలి. రెవెన్యూ శాఖకు కొన్ని విషయాల్లో ఉన్న చెడ్డ పేరు తొలగించుకునేలా చేయాలి.

**ధాన్యం కొనుగోళ్లల్లో ఫిర్యాదులు రాకూడదు**

భూసార పరీక్షలు నిర్వహించాలి. పరీక్షల అనంతరం మట్టిలో పోషక విలువలు ఏ మేరకు ఉన్నాయి... ఆ మట్టి ఎంత సారవంతంగా ఉందనే విషయాన్ని గుర్తించాలి. ఎరువుల వినియోగం వల్ల భూసారం తగ్గినా... కలుషితమైనా సమాచారాన్ని రైతులు అందరికీ తెలియజేయాలి. తక్కువ యూరియా వినియోగించుకున్నా... పంటలు ఎలా పండుతాయో వివరించాలి. ప్రజల ఆరోగ్యం బాగుండాలంటే.. ఎలాంటి ఉత్పత్తులు పండించాలో రైతులకు అవగాహన కల్పించాలి. మెరుగైన ప్రజారోగ్యం కోసం వ్యవసాయ, వైద్యారోగ్య శాఖలు కలిసి పని చేయాలి. క్షేత్ర స్థాయిలో ఉండే ఆర్ఎస్కే-పీహెచ్సీలు కలిసి పని చేయండి. దీనిపై వ్యవసాయ, వైద్యారోగ్య శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పూర్తి స్థాయి ఫోకస్ పెట్టాలి. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఫిర్యాదులు రాకుండా చూసుకోండి. ఎక్కడైనా మిల్లర్లు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని ప్రయత్నిస్తే... నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోండి. రవాణా శాఖ కూడా తన పనితీరును మరింత మెరుగు పరుచుకోవాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలి. అగ్నిమాపక శాఖ పనితీరు బాగుంది.. అభినందనలు. ఈ సమీక్షలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాయచోటి అభివృద్ధికి
# సీఎం చంద్రబాబు హామీ

- మంత్రి మండిపల్లిని పిలిపించి భరోసా ఇచ్చిన సీఎం
- రాయచోటి అభివృద్ధికి పూర్తి మద్దతు తెలిపిన సీఎం.
- మంత్రులు అనగాని సత్యప్రసాద్, అచ్చెంనాయుడు సమక్షంలో సీఎం చంద్రబాబు నాయుడు తో మంత్రి మండిపల్లి భేటీ.
- రాయచోటిపై సీఎం చంద్రబాబుకు ప్రత్యేక మమకారం ఉంది...మంత్రి మండిపల్లి.

**అమరావతి/ వెలగపూడి సచివాలయం, డిసెంబర్ 29 : (లక్ష్యం న్యూస్)**



జిల్లాల పునర్విభజన అంశాలలో భాగంగా రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డినీ సీఎం చంద్రబాబు నాయుడు గారు భరోసా నిచ్చారు. ఈ నేపథ్యంలో సీఎంఓ నుండి ఫోన్ కాల్ రావడంతో, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ముఖ్యమంత్రిని కలిశారు. ఈ భేటీలో రెవెన్యూ శాఖ మంత్రి సత్యప్రసాద్, సీనియర్ మంత్రి అచ్చెన్నాయుడు కూడా ఉన్నారు. రాయచోటి అగ్రగామిగా నిలిచేలా ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకారం అందిస్తుందని సీఎం చంద్రబాబు నాయుడు గారు హామీ ఇచ్చారు. రాయచోటిపై తనకున్న అనుబంధం, మమకారం గురించి ముఖ్యమంత్రి ఈ సందర్భంగా గుర్తుచేశారు. గతంలో రూపొందించిన ప్రణాళికల ప్రకారమే రాయచోటిని ప్రణాళిక బద్ధమైన అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలు, పరిపాలనా సదుపాయాలతో రాయచోటి మరింత ముందుకు సాగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, రాయచోటిలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం చంద్రబాబు నాయుడు మంత్రి మండిపల్లికి స్పష్టం చేశారు. రాయచోటి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా మరింత కృషి చేస్తానని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.

# 6 నుండి 18 వరకు సారస్

- మస్కట్ తయారీ
- జనవరి 6 నుండి 18వ తేదీ వరకు
- విమెన్ ఫ్రెండ్లీ, ఎకో ఫ్రెండ్లీ వేదికలుగా ఉండాలి

**గుంటూరు, డిసెంబరు 29 (లక్ష్యం న్యూస్)**



సారస్‌సేల్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిసన్స్ సొసైటీ) ప్రదర్శనను జనవరి 6వ తేదీ నుండి 18వ తేదీ వరకు గుంటూరులో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయంలో సోమవారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు పట్టణంలో నర్సరావుపేట రహదారిలో రెడ్డి కళాశాల ఎదురుగా ఉన్న స్థలంలో ప్రదర్శన శాలల ఏర్పాటు జరుగుతుందన్నారు. రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా జాతీయ స్థాయి సారస్ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కోరారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి ఆయా రాష్ట్రాల సంస్కృతులను ప్రతిబింబించే చేనేతలు, హస్తకళలు, ఇతర సామగ్రిని ప్రదర్శించడం, విక్రయించడం జరుగుతుందని తెలిపారు. మినీ భారత సాంస్కృతిక, కళా సమ్మేళనంను తలపిస్తుందని చెప్పారు. ఆరు వందల మందికి పైగా చేనేత, హస్త కళాకారులు, సాంస్కృతిక కళాకారులు వస్తున్నారని, 250కు పైగా ప్రదర్శన శాలలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. హ్యాండ్లూమ్స్, హ్యాండిక్రాఫ్ట్స్, చీరలు, షాల్స్, కార్పెట్లు, బెడ్ షీట్ లు, వెదురు, లోహ, గాజు ఉత్పత్తులు, సాంప్రదాయ, ఆర్గానిక్ ఆహార పదార్థాలు, ఆభరణాలు, గృహ అలంకరణ వస్తువులు, ఆహార పదార్థాలు వంటి ఉత్పత్తులు ప్రదర్శన, విక్రయం జరుగుతుందన్నారు. ఈ మినీ భారత సమ్మేళనంలో గుంటూరు సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక విశేషాలు తెలియజేసి జిల్లా విశిష్టతను చాటిచెప్పుటకు వేదికగా మలచాలని పిలుపునిచ్చారు. పారిశుధ్య నిర్వహణను గుంటూరు నగర పాలక సంస్థ పర్యవేక్షించాలని అన్నారు. చిన్నారుల క్రీడా వినోదానికి అవసరగు అమ్యూజి మెంట్ పార్క్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ ఏర్పాట్లను, రద్దీ రీత్యా తీసుకోవలసిన చర్యలు పోలీసు శాఖ తీసుకోవాలని సూచించారు. ఆహార పదార్థాల తయారీ ప్రక్రియ - ఫుడ్ కోర్టులు ఉంటాయని, ఆహార పదార్థాలు తయారీలో ఎటువంటి కలుషితం జరగరాదని, నాణ్యతలో ఎటువంటి లోపాలు ఉండరాదని, దీనిని జిల్లా పౌర సరఫరాల అధికారి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**విమెన్ ఫ్రెండ్లీ, ఎకో ఫ్రెండ్లీ**

దేశం నలుమూలల నుండి స్వయం సహాయక సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నందున వారి సురక్షిత, భద్రత మన బాధ్యత అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను గుంటూరు గౌరవం, అభిమానం వారు చూరగోనలని పిలుపునిచ్చారు.

స్వయం సహాయక సంఘాలు తయారు చేసే పర్యావరణ హిత సామాగ్రిని వినియోగిస్తూ ప్లాస్టిక్ నిషేధిత జోన్ గా, స్వచ్ఛతకు శ్రీకారం చుట్టే విధంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ సమావేశంలో గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, సెర్ప్ డిప్యూటీ సి.ఇ.ఓ ఎ.కళ్యాణ చక్రవర్తి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, ఉద్యాన శాఖ ఉప సంచాలకులు రవీంద్ర బాబు, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి.విజయ లక్ష్మి, లీడ్ బ్యాంక్ మేనేజర్ మహిపాల్ రెడ్డి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, జిల్లా విద్యా శాఖ అధికారి డా.షేక్ సలీం భాషా, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు.చెన్నయ్య, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ జయలక్ష్మి, పర్యాటక శాఖ అధికారి రమ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి సబ్ ప్లాన్ నిధుల వినియోగంలో అలసత్వం వహిస్తే సహించేది లేదు

- ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 100 శాతం ఖర్చు చేయాలి
- నోడల్ ఏజెన్సీ సమావేశానికి హెచ్వోడీలు ఎందుకు రారు? సాంఘిక సంక్షేమ శాఖ అంటే అధికారులకు అంత చిన్న చూపా?
- సమావేశానికి పలువురు హెచ్వోడీలు గైర్హాజరు కావడం పేద, బలహీన వర్గాల ప్రజల పట్ల వారికున్న నిర్లక్ష్యానికి అద్దం పడుతోందిలి
- మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి



**అమరావతి/ వెలగపూడి సచివాలయం, డిసెంబర్ 29 : (లక్ష్యం న్యూస్)**

ఎస్సి సబ్ ప్లాన్ నిధుల వినియోగంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు వెలగపూడి సచివాలయంలో మంత్రి డీఎస్ బీవీ స్వామి అధ్యక్షతన ఎస్సి సబ్ ప్లాబ్ నిధుల వినియోగంపై నోడల్ ఏజెన్సీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పలువురు హెచ్వోడీలు గైర్హాజరుకావడంపై మంత్రి డీఎస్ బీవీ స్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్వోడీలు సమావేశానికి రాకపోవడం పేద, బలహీన వర్గాల ప్రజల పట్ల వారికున్న నిర్లక్ష్యానికి అద్దం పడుతోందన్నారు. హెచ్వోడీలు నోడల్ ఏజెన్సీ సమావేశానికి ఎందుకు రారు? సాంఘిక సంక్షేమ శాఖ అంటే అధికారులకు అంత చిన్న చూపా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్వోడీలు తప్పనిసరిగా నోడల్ ఏజెన్సీ సమావేశానికి హాజరు కావాలన్నారు. పేద బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషికి అధికారులు తమ వంతు తోడ్పాటు అందించాలన్నారు. అనంతరం ఈ ఏడాది ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల వినియోగంపై డిపార్ట్మెంట్ల వారీగా వివరాలను మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది ముగుస్తున్నా కొన్ని డిపార్ట్మెంట్లు సబ్ ప్లాన్ నిధుల వినియోగంలో ఎందుకు వెనుకబడి ఉన్నాయని ప్రశ్నించారు. ఎస్సి సబ్ ప్లాన్ నిధులు 100 శాతం ఖర్చు చేయాలని, నిధుల వినియోగంలో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. సబ్ ప్లాన్ నిధుల వినియోగానికి అంచనాలు రూపొందించేటప్పుడు ఊహాగానాలతో లెక్కలు వేయకుండా క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి నిర్దిష్టమైన ప్రణాళికలతో అంచనాలు రూపొందించాలన్నారు. ఎస్సీ కాలనీల్లో సిసి రోడ్లు, త్రాగునీటి సౌకర్యాలపై మరింత దృష్టి సారించాలని మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి అధికారులకు సూచించారు.

## అంటువ్యాధుల నియంత్రణకు
# రాష్ట్ర స్థాయి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు

- ముందస్తు చర్యలు , అత్యవసర స్పందనల సమగ్ర నిర్ణయాత్మక ప్రణాళికకు రూపకల్పన
- మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

**అమరావతి (లక్ష్యం న్యూస్)**

రాష్ట్రంలో అంటువ్యాధుల నివారణ, నియంత్రణ చర్యలను మరింత పటిష్టంగా అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు ఆదేశాల మేరకు ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ ఈ టాస్క్ ఫోర్స్ కమిటీకి చైర్మన్‌గా వ్యవహరిస్తారు.

**24 మంది సభ్యులు**

మొత్తం 24 మంది సభ్యులతో ఈ కమిటీ ఏర్పాటైంది. జాతీయ స్థాయి వైద్య సంస్థ నిపుణులు, రాష్ట్ర పశుసంవర్ధక, పంచాయతీరాజ్, మున్సిపల్ పరిపాలన, వ్యవసాయ శాఖ అధికారులు కమిటీలో సభ్యులుగా ఉన్నారు. రాష్ట్రంలో అంటువ్యాధులు (డెంగీ, మలేరియా, డయేరియా టీబీ, లెప్రసీ, itara) ప్రబలకుండా ముందస్తు నివారణ చర్యలు, అకస్మాత్తుగా వ్యాధులు వ్యాప్తి చెందిన సందర్భాలలో తక్షణమే చేపట్టవలసిన నియంత్రణ చర్యలపై ఈ కమిటీ సమగ్రంగా అధ్యయనం చేసి వ్యూహాత్మక ప్రణాళిక (స్ట్రాటజిక్ ప్లాన్) రూపొందిస్తుంది. ఆసుపత్రుల సన్నద్ధత, ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల అమలు, ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ (%==ం%) విధులు , తదితర అంశాల గురించి ఈ ప్రణాళికలో పొందుపరచనున్నారు .

ఈ టాస్క్ ఫోర్స్ కమిటీ ప్రతి మూడు నెలలకోసారి సమావేశమై రాష్ట్రంలో అంటువ్యాధుల కేసుల స్థితిగతులు, అమలవుతున్న నియంత్రణ చర్యలు, ఇతర సంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహిస్తుంది.

**సభ్యులు ఎవరెవరు అంటే**

ఈ కమిటీలో సభ్యులుగా Dr Himanshu Chauhan- Additional Director and Head- IDSP, CSU, వేలూరు సీఎంసీ ఇన్ఫెక్షియస్ డిసీజెస్ విభాగాధిపతి డాక్టర్ జార్జ్ వర్గీస్, మంగళగిరి ఎయిమ్స్ క్లినికల్ మైక్రోబయాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ సుమిత్ రాయ్, త్రిశూర్ జేఎంజే చెస్ట్ సెంటర్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జూడో జోసఫ్, కస్తూర్బా వైద్య కళాశాల మైక్రోబయాలజీ ప్రొఫెసర్ డాక్టర్ చిరంజయ్ ముఖోపాధ్యాయ, ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔనూ%) ఎన్‌పీఓ డాక్టర్ సౌరబ్, ఇక్వాయ్ డైరెక్టర్ డాక్టర్ రంగారెడ్డి, డిల్లీలోని ఎన్‌సీబీడీసీ%-% డెంగ్యూ డివిజన్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ కల్పన సభ్యులుగా ఉన్నారు.

**ప్రభుత్వ శాఖల అధికారులు కూడా**

అలాగే సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ చక్రధరబాబు, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజ, మున్సిపల్ పరిపాలన శాఖ కమిషనర్ సంపత్ కుమార్, వ్యవసాయ శాఖ కమిషనర్ డాక్టర్ మంజీర్ జిలానీ, హైదరాబాద్ లోని కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ రీజినల్ డైరెక్టర్ అనురాధ, గుంటూరుకు చెందిన ఇన్ఫెక్షియస్ డిసీజెస్ నిపుణులు డాక్టర్ కల్యాణ్ చక్రవర్తితో పాటు వైద్య ఆరోగ్య శాఖలో వివిధ హోదాల్లో ఉన్న అధికారులు ప్రత్యేక కమిటీ సభ్యులుగా ఉన్నారు' అని మంత్రి సత్యకుమార్ వివరించారు .

## న్యాయ వ్యాజ్య విధానం-2025పై..మంత్రి వర్గ ఉపసంఘం భేటి

- న్యాయ శాఖ పటిష్టత కోసం చర్యలపై విస్తృత చర్చ
- జీవోఎం కు హాజరైన మంత్రులు ఎన్ఎండి ఫరూక్, నాదేండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, సత్య కుమార్ యాదవ్

**అమరావతి డిసెంబరు 28 (లక్ష్యం న్యూస్)**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాజ్య విధానం (లిటిగేషన్ పాలసీ) – 2025" ను పరిశీలించడానికి ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం మొదటిసారి భేటీ అయింది.సోమవారం వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్,రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్,పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ లు న్యాయశాఖ ఉన్నతాధికారులతో విస్తృతంగా చర్చించారు.సమావేశానికి హోంమంత్రి వంగలపూడి అనిత కొన్ని అనివార్య కారణాల వల్ల హాజరు కాలేదు. కోర్టులలో అనవసర వ్యాజ్యాలను తగ్గించడం, సమస్యలకు సకాలంలో ప్రభావవంతమైన, ప్రత్యామ్నాయ వివాద పరిష్కారాన్ని చూపడం, ప్రభుత్వ విభాగాలలో పారదర్శకత, జవాబుదారీతనం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో మంత్రివర్గ ఉప సంఘం ను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.ఇందులో భాగంగా "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాజ్య విధానం– 2025" ( ఏపీ స్టేట్ లిటిగేషన్ పాలసీ )పై పలు నిర్ణయాలను రూపొందించడంలో భాగంగా మంత్రులు తొలిసారి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడారు.

## రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ కు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్


- మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు
- రెండు మండలాలతో రెవిన్యూ డివిజన్.. రాష్ట్ర చరిత్రలో ఇదొక రికార్డు
- ఫలించిన మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషి

7

**అమరావతి, డిసెంబర్ 29 (లక్ష్యం న్యూస్)**

రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ తరలిపోతుందనే వైసీపీ చేసిన విష ప్రచారానికి ఫుల్ స్టాప్ పడింది. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేసిన కృషి ఫలించింది. రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ రెండు మండలాలతో రామచంద్రపురం, కె గంగవరం మండలాలుతో పాటు రామచంద్రపురం మున్సిపాలిటీతో కలిపి కొనసాగించేందుకు సోమవారం అమరావతిలో జరిగిన క్యాబినెట్ సమావేశం ఆమోదముద్ర వేసింది. దీంతో వైఎస్ఆర్సిపి ప్రజలను తప్పుదారి పట్టిస్తూ చేస్తున్న మోసపూరిత ప్రచారానికి తెరపడినట్టు అయింది. గత కొంతకాలంగా రామ చంద్రపురం రెవెన్యూ డివిజన్ ఎత్తివేస్తున్నారంటూ నానా హంగామా చేస్తూ వైసిపి నాయకులు ప్రజలను తప్పుదారి పట్టించిన సంగతి విధితమే. తాజాగా క్యాబి నెట్ ఆమోదంతో రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ ప్రజలకు ఊరట లభించింది. రెండు మండలాలు, రామచంద్రపురం మున్సిపల్ కార్యాలయంతో యధావిధిగా రెవెన్యూ డివిజన్ కార్యాలయం,

## ఇ-క్యాబినెట్ సమావేశం..




**అమరావతి/ వెలగపూడి సచివాలయం, డిసెంబర్ 29 : (లక్ష్యం న్యూస్)**

తే.29.12.2025 దీ సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఇ-క్యాబినెట్ సమావేశంలో జిల్లాల పునర్వ్యభజన అంశంపై తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ %&% స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ వివరిస్తూ.....జిల్లాల పునర్విభజనపై సుదీరంగా జరిగింది. రాష్ట్రంలోని మొత్తం 26 జిల్లాల్లో దాదాపు 17 జిల్లాల్లో మార్పులు కోసం ప్రతిపాదించడం జరిగిందన్నారు. ఈ 17 జిల్లాల్లో 25 మార్పులు చేయడం జరిగింది.

## బహిరంగ మద్యపానం సేవిస్తే కఠిన చర్యలు తప్పవు

### గ్రామాల్లో శాంతి భద్రతలే లక్ష్యం - ఎస్సై చిరుమామిళ్ల వెంకట్



**మంగళగిరి డిసెంబర్ 29 ( లక్ష్యం న్యూస్)**

బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవిస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మంగళగిరి గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ హెచ్చరించారు. మంగళగిరి మండలం కూరగల్లు గ్రామంలో బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఏమాత్రం సహించబోమన్నారు. బహిరంగ మద్యపానం వల్ల మహిళలు, పిల్లలు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇలాంటి ఘటనలు పునరావృతమైతే చట్టపరమైన చర్యలు మరింత కఠినంగా ఉంటాయని స్పష్టం చేశారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు నిరంతర నిఘా, గస్తీ కొనసాగుతుందని తెలిపారు. అక్రమ మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై ఎలాంటి మినహాయింపులు ఉండవని ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ తేల్చిచెప్పారు.

## కొత్తపాలెంలో పల్లె పండుగ 2.0 కింద రూ.1.28 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన







**డిసెంబర్ 29 నందిగామ నియోజకవర్గం లక్ష్యం న్యూస్**

ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో 13 పనులకు ప్రారంభం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పంచాయితీరాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) మరియు పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా చందర్లపాడు మండలం కొత్తపాలెం గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి పాల్గొని, చందర్లపాడు మండలం మొత్తం మీద కాంపౌండ్ వాల్స్, సిమెంట్ రోడ్లు, మెటల్ రోడ్ల నిర్మాణాలకు సంబంధించిన మొత్తం 13 పనులకు శంకుస్థాపన చేశారు. ఈ పనుల అంచనా విలువ రూ.128.00 లక్షలుగా ఉందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, పల్లె పండుగ 2.0 ద్వారా గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. రోడ్లు, గోడలు వంటి మౌలిక సదుపాయాలు గ్రామాల అభివృద్ధికి కీలకమని, ఈ పనుల వల్ల గ్రామ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయని చెప్పారు. ఉపాధి హామి పథకం ద్వారా గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించడంతో పాటు సంపద సృష్టి జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్, నీటి సంఘం అధ్యక్షులు, కూటమి నాయకులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభివృద్ధి పనులకు మద్దతు తెలిపారు.

## ఫిలదెల్ఫియా ఎ.జి చర్చ్ ను సందర్శించిన ఎంపీ కేశినేని శివనాథ్





**డిసెంబర్ 29 విజయవాడ లక్ష్యం న్యూస్**

రెవ. చార్లెస్ పి.జాకబ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు విజయవాడ : పశ్చిమ నియోజకవర్గం సితార సెంటర్ వద్ద వున్న ఫిలదెల్ఫియా ఎ.జి చర్చ్ ను ఎంపీ కేశినేని శివనాథ్ సోమవారం సందర్శించారు. చర్చ్ కు విచ్చేసిన ఎంపీ కేశినేని శివనాథ్ కు పుష్పగుచ్ఛం అందించి రెవ. చార్లెస్ పి.జాకబ్, రెవ.డా.ఫిలిప్ పి.జాకబ్ ఆత్మీయంగా స్వాగతం పలికారు. "సమాజంలో శాంతి, ఐక్యత, సేవా భావాన్ని పెంపొందించడంలో చర్చిల పాత్ర ఎంతో కీలకమైనది. ఫిలడెల్ఫియా ఎ.జి చర్చ్ చేస్తున్న సేవలు అభినందనీయం. రానున్న నూతన సంవత్సరం అందరికీ ఆరోగ్యం, శాంతి, సమృద్ధిని తీసుకురావాలి" అంటూ రెవ. చార్లెస్ పి. జాకబ్‌కు ఎంపీ కేశినేని శివనాథ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఫిలడెల్ఫియా ఎ.జి చర్చ్ చేపట్టే సేవా కార్యక్రమాలకు తన సహకారం వుంటుందన్నారు."ప్రజా ప్రతినిధిగా ఎంపీ కేశినేని శివనాథ్ అన్ని వర్గాల ప్రజలను సమానంగా ఆదరిస్తూ, సామాజిక ఐక్యతకు కృషి చేయడం ఆనందంగా ఉంది. ఆయనకు దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి" అంటూ రెవ. చార్లెస్ పి.జాకబ్ ఆకాంక్షించారు. అనంతరం రెవ. చార్లెస్ పి. జాకబ్‌తో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ నాయకులు ఇత్తడి చార్లెస్, చాట్ల రాజశేఖర్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, ఎన్.ఐ.ఆర్.డి ఎన్టీఆర్ జిల్లా అర్బన్ కో-ఆర్డినేటర్ వల్లభనేని నరసింహా చౌదరి, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రేగళ్ల లక్ష్మణారావు, గొల్లపూడి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాల మాధవ, శాప్ డైరెక్టర్ సంతోష్ కుమార్, రాష్ట్ర నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ బేవర సాయి సుధాకర్, నియోజకవర్గ ఎస్సీ సెల్, తెలుగు యువత, ఐటిడిపి అధ్యక్షులు పైడిమాల సుభాషిణి, ఆర్.మాధవ, ఎమ్.చైతన్య, నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ సుభానీ, క్లస్టర్ ఇన్చార్జ్ సుబ్బారెడ్డి , 45వ డివిజన్ ప్రెసిడెంట్ పేరం సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి షేక్ సుభానీ, డివిజన్ సీనియర్ నాయకులు మైలవరపు కృష్ణ, పూల కాంతారావు డివిజన్ అధ్యక్షులు చిన్న సుబ్బయ్య, బడుగు వెంకన్న, కుంచం దుర్గారావు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**గుంటూరు డిసెంబర్ 29 (లక్ష్యం న్యూస్ )**

మున్సిపల్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (AITUC) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బారాయుడు డిమాండ్ చేశారు. గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆప్కోస్ వర్కర్ల పదవీ విరమణ వయస్సును 62 సంవత్సరాలకు పెంచాలని, పర్మినెంట్ మరియు ఆప్కోస్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. అలాగే విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ, కార్మికులపై వివక్షతతో కూడిన విధానాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సమ్మె విరమణ సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన




హెచ్చరించారు. అనంతరం కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ యూనియన్ నాయకులు గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్రకు వినతిపత్రం అందజేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లపై సానుకూలంగా స్పందించాలని, తక్షణ చర్యలు తీసుకోవాలని మేయర్‌ను కోరినట్లు యూనియన్ నాయకులు తెలిపారు.

# గ్రీవెన్స్ డే లో రెవెన్యూ క్లినిక్స్ కు శ్రీకారం

**గుంటూరు డిసెంబర్ 29( లక్ష్యం న్యూస్)**

గ్రామాల్లో ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోతున్న భూ సంబంధమైన రెవెన్యూ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ అన్సారియా శ్రీకారం చుట్టారు .కలెక్టరేట్లో సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. మండలాల వారీగా రెవెన్యూ సమస్యల ఫిర్యాదులను స్వీకరించేందుకు రెవెన్యూ క్లినిక్స్ ను ఏర్పాటు చేశారు. జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన తహసీల్దారులు హాజరయ్యారు .ఆయా సమస్యలను సంబంధిత ఎమ్మార్వో కు పరిష్కరించే బాధ్యతను అప్పగించారు .ఆ దిశగా సోమవారం గ్రీవెన్స్ డే లో రెవెన్యూ క్లినిక్స్ ను ఏర్పాటు చేశారు. భూవివాదాలు ,పట్టాదారు పాస్ పుస్తకాలు, అడంగల్ లో చేరికలు, వివిధ రకాల భూముల యోగ్యత పత్రాలు, రిజిస్ట్రేషన్ వ్యవహారాలు, ఇతరత్రా భూ సంబంధమైన వివాదాలను ఈ క్లినిక్స్ ద్వారా పరిష్కరించే బాధ్యతను ఎమ్మార్వోలుస్వీకరించారు. తమ తమ మండల పరిధిలోని రెవెన్యూ సమస్యలను సావధానంగాఆలకించారు. పరిశీలించారు. సత్వర పరిష్కారం అయ్యే సమస్యలకు పై దృష్టి సారించారు. వ్యవధి అవసరమైన ఫిర్యాదులను ఫిర్యాదుదారులకు అవగాహన కల్పించారు. అలాగే సాధారణ ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం కూడా నిర్వహించారు. డి






ఆర్ ఓ ఖాజావలి ఇతర జిల్లా ఉన్నతాధికారులు ప్రజా ఫిర్యాదులు స్వీకరించారు. పరిష్కార చర్యలకు భరోసా ఇచ్చారు. పొన్నూరు కు చెందిన 14 మంది రైతులు జిల్లా కలెక్టర్ ,ఎస్పీలను ఆశ్రయించారు తమ పంట ఉత్పత్తిని కనుగోలు చేసి, సుమారు 49 లక్షల రూపాయలకు కుచ్చుటోపి పెట్టి చనిపోయిన వ్యాపారిబంధువుల నుండి తమ బకాయిలు ఇప్పించాలని కోరారు . బాధితుల్లో కొందరికి తీవ్ర అనారోగ్య సమస్యలు వచ్చాయని చేతిలో చిల్లిగవ్వలేక ఇబ్బందులు ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు .కలెక్టర్ ,ఎస్పీ జోక్యం చేసుకొని విచారణ జరిపించి, తమ పంట డబ్బులు ఇప్పించాలని కోరారు. అలాగే శ్రీనివాసరావు తోటకు చెందిన హుస్సేన్ అనే వ్యక్తి ఎస్పీని ఆశ్రయించారు. తన ఇంటిని తనకు తెలియకుండానే బ్యాంకులో పెట్టి 19 లక్షలు రూపాయలు కాజేసిన కావటికిష్టమూర్తి తదితరులపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని అభ్యర్థించారు. గతంలో పలుసార్లు గ్రీవెన్స్ డే లో ఫిర్యాదు చేసిన న్యాయం జరగలేదని హుస్సేన్ వాపోయారు .ప్రస్తుతం బ్యాంకు వారు బకాయిలు కట్టాలని ,లేకపోతే ఇంటిస్థలాన్నివేలం వేస్తామని బెదిరిస్తున్నారని అధికారులకు విన్నవించారు.

## నూతన సంవత్సర వేడుకలు, అల్లర్లు, అనుమతులు లేకుండా డీజే బండ్లు, కుర్రవాళ్ళు మద్యం సేవించి అర్ధరాత్రి రోడ్లపై తిరగటం వద్దు....! - కొల్లిపర ఎస్ఐ ఎన్ సి ప్రసాద్

**కొల్లిపర డిసెంబర్ 29 (లక్ష్యం న్యూస్)**

డిసెంబర్ 31 వ తేదీ రాత్రి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా అనుమతి లేకుండా డీజే లు పెట్టడం చేయరాదు. ఎవరు మద్యం తాగి వాహనాలు నడుపరాదని, రాత్రి 11 గంటల సమయం తర్వాత రోడ్ల మీద అనవసరంగా తిరగవద్దని, 31 వ తేదీ రాత్రి మద్యం తాగి వాహనాలు నడిపినచో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని. కొత్త సంవత్సరం రోజును కొత్త సంవత్సరం వేడుకలు తమ ఫ్యామిలీతో సరదాగా చేసుకోవాలని, బైక్ రేసింగ్ లకు, అల్లర్లకు యువకులు పాల్పడవద్దని ప్రశాంత వాతావరణంలో అందరూ నూతన




సంవత్సర వేడుకలు సంతోషంగా చేసుకోవాలి అని కొల్లిపర యస్.ఐ యన్.సి ప్రసాద్ తెలియజేసారు. అలాగే కొల్లిపర



మండల పరిధిలో గ్రామాల ప్రజలందరికీ ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ఎటి క్యూట్ & టేబుల్ మేనేర్స్ అండ్ పై అవగాహన సదస్సు

**ఎన్టీఆర్ జిల్లా మైలవరం.లక్ష్యం ప్రతినిధి.**

స్థానిక డా. లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ది.30-12-2025 etiquette and table manners పై వన్డే వర్క్ షాప్ ను బ్లాక్ బక్స్ ఎడ్యుకేషన్ వారిచే నిర్వహించడం జరిగింది. పీఎం ఉష పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ FAC పురం శెట్టి రంగారావు గారు విద్యార్థులను ఉద్దేశించి తిండిలో కాదు తీరులో హుందాగా ఉండాలంటే ఇలాంటి వర్క్ షాపులు తోడ్పడుతాయి అని అన్నారు. కుర్చీలో కూర్చున్నప్పుడు జ్ఞాపకం వడిలో పెట్టుకోవాలని ఫోను సైలెంట్ లో పెట్టుకోవాలని మా చేతులు టేబుల్ పై పెట్టరాదని శబ్దం రాకుండా సూపును షిఫ్ట్





చేయాలని తినేటప్పుడు మాట్లాడరాదని ఫోర్క్స్, ఫోన్లు జాగ్రత్తగా వాడాలని సర్వ్ చేసే వారితో మర్యాదగా ప్రవర్తించాలని చివర ఆకరన మర్యాద మరవకుండా ధన్యవాదాలు తెలపాలన్నారు. యునైటెడ్ కాలేజీ అఫ్ హోటల్ మానేజ్మెంట్ కాలేజీ నుండి రిసోర్స్ పర్సన్ గా షైక్ రియాజ్ గారు విద్యార్థులకు చాల విషయాలు విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎం ఉష కోఆర్డినేటర్ మేజర్ మన్య స్వామి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. ఎన్ వెంకటాద్రి, IQAC కోఆర్డినేటర్ శ్రీమతి సుభాషిని అధ్యాపకులు డా. ఫణి కుమార్, బ్లాక్ బక్స్ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ పార్ట్‌నేర్షిప్ మేనేజర్ ధీరజ్ కోగంటి ధీరజ్ కుమార్ మరియు అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# సింహాచలం ఆలయ భూముల అన్యాక్రాంతం సహించం

**గుంటూరు డిసెంబర్ 29 (లక్ష్యం న్యూస్)**

సింహాచలం శ్రీ వరాహ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ భూములను పరిశ్రమల అభివృద్ధి సంస్థకు కట్టబెట్టే ప్రయత్నాలను, యోచనను విరమించుకోవాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు డాక్టర్. సి.హెచ్. నిరంజన్ రావు ,కార్యదర్శి ప్రత్తిపాటి మాధవ శర్మ డిమాండ్ చేశారు. సోమవారందేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారికి అలాగే, వీహెచ్పీ నాయకులతో కలిసి జిల్లా ఉన్నతాధికారులకు వినతి పత్రం అందించారు. సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చెందిన విశాఖపట్నం రూరల్ లోని సర్వే నెంబర్ 275లో 150 ఎకరాలు, మధురవాడ గ్రామమును చెందిన సర్వే నంబర్ 420లో 424లో 16 ఎకరాలు మొత్తం 250 ఎకరాలు ఆలయ భూమి ఉందన్నారు .ఈ భూమిని పరిశ్రమల అభివృద్ధి సంస్థకు కట్టబెట్టి భూ మార్పిడి కింద విశాఖపట్నం జిల్లా వేముల గాడ మండలం గొల్లల పాలెం సర్వేనెంబర్ 35 లో 271 ఎకరాలు, మల్కాపురం గ్రామం సర్వేనెంబర్ 14 లో 25 ఎకరాలు,



మొనగాడ గ్రామంలో 35 ఎకరాలు, మరియు గాజువాక గ్రామంలో 40 ఎకరాలు, మొత్తం నాలుగు గ్రామాలు కలిపి 370 ఎకరాల భూమిని ఆలయమునకు భూమార్పిడి ద్వారా అందజేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించడం సిగ్గుచేటు అన్నారు. ఆలయ భూమిని మార్పిడి చేసే అధికారిక చర్యలనురాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఆలయ భూములను భూ మార్పిడి ద్వారా ఏపీఐఐసీకి కట్టబెట్టడం దుర్మార్గం అన్నారు .ఏ మాత్రం విలువలేని భూములను ఆలయానికి కేటాయించి, విలువైన వాస్తవ భూములను ప్రైవేటు పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టే వ్యూహం సరికాదన్నారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసే ఈ ఆలయ భూముల మార్పిడి ఎత్తనాలను ఈప్పటికైనా మానుకోవాలన్నారు. 1987 దేవాదాయ శాఖ చట్టాన్ని ఉల్లంఘించడమే కాకుండా, గౌరవ హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులను సైతం ఉల్లంఘిస్తూ దేవాలయ భూములను కాజేసేందుకు కుట్ర పన్నడం తగదన్నారు. ఇప్పటికే వరాహ శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయానికి చెందిన పదివేల ఎకరాల భూములు అన్యాక్రాంతం అయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు .ఆ భూముల్లో మసీదులు, చర్చిలు, వ్యాపార సంస్థలు వెలిశాయ అన్నారు. ప్రభుత్వాలు మాత్రం, ఈ అన్యాక్రాంతమైన భూములను కమిటీల పేరుతో కాలయాపన చేసి, స్వాధీనం చేసుకోలేకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా ఉన్న భూములను పరిరక్షించాలని, హిందూ సమాజానికి, హిందూ సంస్థలకు ఆలయాల నిర్వహణ బాధ్యతను అప్పగించాలని, నిరంజన్ రావు ,మాధవి శర్మ డిమాండ్ చేశారు .

## ట్రాన్స్ ఫార్మర్ దొంగతనాలు పట్ల రైతుల అప్రమత్తంగా ఉండాలి. ఎలక్ట్రికల్ ఇఇ. సింగయ్య

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

వ్యవసాయ భూముల్లో ట్రాన్స్ ఫార్మర్ల దొంగతనాల వలన అటు రైతులకు ఇటు డిపార్ట్మెంట్ కు నష్టం జరుగుతున్నదని విద్యుత్ శాఖ ఇఇ సింగయ్య తెలిపారు. మాచర్ల విద్యుత్ శాఖ సబ్ డివిజన్ పరిధిలో ఇప్పటికి సుమారు 280 ట్రాన్స్ఫార్మర్లు చోరీ కి గురయ్యాయని, మూడు కోట్ల రూపాయల పైగా డిపార్ట్మెంట్ కు నష్టం కలిగిందని చెప్పారు. వ్యవసాయ భూముల్లో ఉండే ట్రాన్స్‌ఫార్మర్లు లో రాగి తీగ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు మాత్రమే చోరీకి గురవుతున్నాయని తెలిపారు. ఒక ట్రాన్స్‌ఫార్మర్లు చోరీ జరిగితే అది కేసు నమోదు కావడం, ఆ తర్వాత డిపార్ట్మెంట్ దానిని పై అధికారులకు పంపించి కొత్త ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయటం జరుగుతుందని చెప్పారు. ఈ ప్రాసెస్ లో కొంత సమయం పడుతుందని ఈలోపు రైతుకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. విద్యుత్ శాఖ తరపున గ్రామాలలో ట్రాన్స్‌ఫార్మర్లు చోరీ జరగకుండా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరిగిందన్నారు. రైతుల స్వచ్ఛందంగా ప్రతి గ్రామం లో కాపలాదారుని ఏర్పాటు చేసుకొని, అనుమానితులు కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. రైతులు పూనుకుంటేనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని లేకపోతే రైతుతో పాటు డిపార్ట్మెంట్ కూడా నష్టపోతుందని తెలిపారు. పోలీసులు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించి దొంగల్ని పట్టుకొని కఠినంగా శిక్షించాలని కోరారు.



ఎలక్ట్రికల్ ఇఇ సింగయ్య

# డ్రైనేజ్ సిస్టం లేకుంటే మార్ట్ గేజ్ కట్

**గుంటూరు డిసెంబర్ 29 (లక్ష్యం న్యూస్ )**

నూతనంగా నిర్మాణం చేసే బహుళ అంతస్తు భవనాలు తగిన డ్రైనేజి సిస్టం ఏర్పాటు చేసుకొని, నిబంధనల మేరకు నిర్మాణాలు చేపట్టాలని, లేకుంటే మార్టిగేజ్ మంజూరు చేయబోమని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. సోమవారం కమిషనర్ కృష్ణబాబు నగర్, వికాస్ నగర్, జెకెసి నగర్ ప్రాంతాల్లో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కి దరఖాస్తు చేసుకున్నభవనాలను, ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబందనల మేరకు మాత్రమే నగరంలో బహుళ అంతస్తు భవనాలు నిర్మాణాలు జరగాలని, నిబందనలు ఉల్లంఘన చేస్తే తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్నామన్నారు. భవనాలు నిర్మాణ దశలోనే వార్డ్ సచివాలయ ప్లానింగ్



కార్యదర్శులు నిరంతరం పరిశీలిస్తూ, నిబందనల మేరకు నిర్మాణాలు చేపట్టకుంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి, నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. రోడ్ల మీదకు ర్యాంప్ లు, డ్రైన్ల ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే నిర్మాణం చేసిన వాటిని తొలగించాలని స్పష్టం చేశారు. భవనం నుండి మేజర్ డ్రైన్ వరకు డ్రైనేజి కనెక్షన్ వారే ఇచ్చుకోవాలని, లేని వాటికి మార్టిగేజ్ మంజూరు చేయడం నిలిపి వేస్తామని తెలిపారు. ప్రదానంగా సెట్ బ్యాక్ పోర్షన్ లో ఏ విధమైన నిర్మాణాలు చేయకూడదని, జనరేటర్లు కూడా పెట్టడానికి వీలు లేదన్నారు. గ్రీనరీకి ప్లాన్ లో చూపిన విధంగా ఉండాలన్నారు. వాచ్ మెన్ రూమ్ నగరపాలక సంస్థ నుండి అనుమతి పొందిన ప్లాన్ ప్రకారమే ఏర్పాటు చేసుకోవాలన్నారు. అపార్ట్మెంట్ నిర్వాహకులే డ్రైనేజి లైన్ ను మేజర్ డ్రైన్ వరకు కనెక్ట్ చేసుకోవాలన్నారు. అనంతరం జనవరి 3 నుండి గుంటూరు నగరంలోని నల్లపాడు రోడ్ లో జరగనున్న సేల్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిషియన్స్ సొసైటీ (సరాస్) మేళా జరిగే ప్రాంతంలో పారిశుధ్య, మెరక పనులను పరిశీలించి పనుల వేగవంతం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పర్యటనలో ఎస్ఈ(ఇంచార్జి) సుందర్రామిరెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మేయర్ తో కుమ్ములాటలు, విభేదాలు లేవు

**గుంటూరు డిసెంబర్ 29( లక్ష్యం న్యూస్ )**

పశ్చిమ అభివృద్ధి పై ఎన్డీయే కూటమి నేతల మధ్య పూర్తి సమన్వయం ఉందని, మేయర్ కోవెలమూడి రవీంద్ర కు తమకు అంతర్గత విభేదాల ప్రచారం నిరాధారమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ ప్రకటించిన మొదటి రోజు నుంచే గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని) తమకుపూర్తిస్థాయిలోసహాయ-సహకారాలు అందించారని తెలిపారు. ఎమ్మెల్యేగా తాము, ఎంపీగా పెమ్మసాని చంద్రశేఖర్ , మేయర్గా కోవెలమూడి రవీంద్ర , అలాగే కూటమికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల్లో విజయం సాధించడమే కాకుండా, నగరాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నామని పేర్కొన్నారు.మేయర్ ఎన్నికైన నాటి నుంచి గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో చేపట్టిన ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి ఆయన సంపూర్ణ సహకారం అందించారని, అదే విధంగా ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ కూడా నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి వేగం మరింత పెరిగిందని తెలిపారు.ఇటీవల విలీన గ్రామాల అంశంపై వచ్చిన వ్యాఖ్యల విషయంలో, ఒకే ఒక్క అంశానికి మాత్రమే తమ అభ్యంతరం వ్యక్తం చేశామని స్పష్టం చేశారు. ఆ అంశంపై ముందుగా కలిసి చర్చ జరగలేదన్నది వాస్తవమని, అలాగే తమ నియోజకవర్గానికి సంబంధం లేని పెదకాకాని గ్రామాన్ని విలీనంలో చేర్చడంపై మాత్రమే



అభ్యంతరం తెలిపామని చెప్పారు. దీన్ని మేయర్ వ్యక్తిగతంగా వ్యతిరేకించినట్లు భావించడం సరికాదని, మిగతా అన్ని అంశాల్లో తమ మధ్య పూర్తి ఏకాభిప్రాయం ఉందని తెలిపారు.ఈ ఒక్క అంశాన్ని మినహాయిస్తే, మేయర్ తో కలిసి, ఎంపీ సహకారంతో, కూటమి నేతలందరం కలిసే గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. కేంద్ర మంత్రి హోదాలో ఉన్న పెమ్మసాని చంద్రశేఖర్ సహకారంతో అభివృద్ధి పనులు మరింత వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.రాబోయే రోజుల్లో గుంటూరు నగరంలోని పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న 26 డివిజన్లలో కూటమి అభ్యర్థులను పూర్తి స్థాయిలో గెలిపించేందుకు, మేయర్ ,ఎంపీ తో పాటు కూటమి పార్టీ నేతలందరం కలిసి స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని వెల్లడించారు.కొంతమంది కావాలనే ఈ విషయాన్ని వక్రీకరించి, అంతర్గత విభేదాలు ఉన్నట్లుగా ప్రచారం చేస్తున్నారని, అలాంటి ప్రచారాలకు ఎలాంటి ఆధారాలు లేవని ఎమ్మెల్యే ఖండించారు. తాము ఏ అంశాన్ని వ్యతిరేకించామో, ఆ అంశాన్నే స్పష్టంగా మీడియా ముఖంగా తెలియజేశామని చెప్పారు.తమ మధ్య ఎలాంటి అంతర్గత కుమ్ములాటలు లేదా భేదాభిప్రాయాలు లేవని, అన్నా, చెల్లెలు లాగా ఐక్యతతో పనిచేస్తున్నామని తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు , నారా లోకేష్ , పవన్ కళ్యాణ్ సారధ్యంలోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, కూటమి ప్రభుత్వంతోనే గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి మరింత మేలు జరుగుతుందని స్పష్టం చేశారు.ఈ విషయంలో ఎవరైనా అపోహలకు లోనై ఉంటే, వాటిని సరిదిద్దుకోవాలని కోరుతూ, కూటమి ఐక్యతపై అనవసర ప్రచారాలకు తావివ్వవద్దని ఎమ్మెల్యే గళ్ళా మాధవి విజ్ఞప్తి చేశారు.

# దక్షిణ చిరువోలులంకలో ఉచిత పశు వైద్య శిబిరం



**అవనిగడ్డ డిసెంబర్ 29 లక్ష్యం న్యూస్**



అవనిగడ్డ మండలం దక్షిణ చిరువోలులంకలో సోమవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్యంతో పెయ్య దూడల ఉత్పత్తి పథకం కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ చిన్న నరసింహులు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బొందు సాంబశివరావు విచ్చేశారు. పశు పోషకులకు రాష్ట్రీయ గోకుల్ మిషన్ ప్రయోజనాలు వివరించారు. గర్భకోశ వ్యాధులకు, ఎదకు రాని పశువులకు, లేగదూడల్లో నట్టల నివారణకు మందులను పంపిణీ చేశారు. గర్భకోశ వ్యాధులకు ఉచిత పరీక్ష శిబిరాన్ని వెంకట్రామ్ ప్రారంభించగా వైద్యులు 70గేదెలకు పరీక్షలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ షఫీ, డాక్టర్ సుధారాణి, డాక్టర్ మౌనిక, సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించేందుకు రెవిన్యూ క్లినిక్లు

**మచిలీపట్నం డిసెంబర్ 29 లక్ష్యం న్యూస్**

జిల్లాలో రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ క్లినిక్లు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ రెవిన్యూ క్లినిక్లను ప్రారంభించి, పనితీరు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్లో 5 కౌంటర్లు ఏర్పాటు చేశారు. అందులో దరఖాస్తుల పరిశీలన, సలహా సూచనల విభాగము, 22-ఏ సమస్యలు, భూసేకరణ సంబంధిత సమస్యలు, ఆర్ఓఆర్ పట్టాదారు పాసుపుస్తకాలు, సుమోటో అడంగల్ కరెక్షన్ సంబంధిత సమస్యలు, రీ సర్వే, విస్తీర్ణం తేడా, జాయింట్ ల్యాండ్ పార్సల్ మ్యాప్ (ఎల్పిఎం) సంబంధిత సమస్యలు, ఇతర రెవెన్యూ సమస్యల విభాగాలున్నాయి. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈనెల 18 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్లో రెవెన్యూ క్లినిక్ ఏర్పాటు విషయమై ప్రస్తావించి




ప్రజలకు ఉపయోగపడే ఇటువంటి మంచి విధానాలను అన్ని జిల్లాల్లో చేపట్టాలని ఆదేశించారన్నారు.ఇందులో భాగంగానే జిల్లాల్లో కూడా రెవెన్యూ క్లినిక్ ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ఎక్కువగా భూసంబంధ సమస్యలు ఉంటున్నాయని వాటన్నిటికీ రెవిన్యూ క్లినిక్ ద్వారా




చక్కటి పరిష్కారం లభించనుందన్నారు. ప్రజలందరూ రెవిన్యూ క్లినిక్లను సద్వినియోగం చేసుకొని వారి భూ సంబంధ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, డిఆర్ఓ కె చంద్రశేఖర రావు కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, పలువురు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నార


# ఈవీఎం వద్ద గట్టి భద్రత ఉండే చర్యలు చేపట్టాలి

**మచిలీపట్నం డిసెంబర్ 29 లక్ష్యం న్యూస్**

ఈవీఎం గోదాము వద్ద గట్టి భద్రత ఏర్పాట్లు ఉండేవిధంగా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను నిల్వఉంచిన గోదామును త్రైమాసిక తనిఖీలో భాగంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరచి, అందులోని ఈవీఎం లను పరిశీలించారు. తనిఖీ పుస్తకంలో జిల్లా కలెక్టర్ తో పాటు రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతకాలు చేశారు. గోదాములో ఉన్న సీసీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయా లేదా, విద్యుత్ సౌకర్యం సరిగా ఉందా లేదా అనే విషయమై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా కెమెరాలు గాని విద్యుత్ పరికరాలు గాని పనిచేయకపోతే వెంటనే మార్చాలన్నారు.ఈ తనిఖీ లో డిఆర్ఓ కే చంద్రశేఖర



రావు,, ఈవీఎం నోడల్ అధికారి నిత్యానందం, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి, కార్యాలయ కార్యదర్శి దాసు, సిపిఎం, బిజెపి వైసిపి, బి ఎస్



పి పార్టీల ప్రతినిధులు సుబ్రమణ్యం, పంతం గజేంద్ర రావు, సిలార్ దాదా, బాలాజీ, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారి శ్యామ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత




**గుంటూరు డిసెంబర్ 29( లక్ష్యం న్యూస్)**

.నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం జరిగింది. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్వయంగా ఫిర్యాదులను ఆలకించారు. ముఖ్యంగా వివిధ వ్యక్తిగత, మౌలిక, సంక్షేమ సమస్యలను, ఎదుర్కొంటున్న బాధితుల గోడును ఆలకించారు. పరిష్కారానికి భరోసా ఇచ్చారు .కొల్లి శారద మార్కెట్ కాంప్లెక్స్ లోని చెప్పుల దుకాణాలఅద్దెల విషయంపై, దుకాణదారులు ఎమ్మార్పీఎస్ నేత పరిసపోగు శ్రీనివాసరావు నేతృత్వంలో కమిషనర్ను కలిశారు. దుకాణాల అద్దె భారమైందని,తగ్గించాలని పాత బకాయిల చెల్లింపుల వ్యవధి గడువు నివ్వాలని అభ్యర్థించారు. అలాగే తమ తమ ప్రాంతాల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, దోమలు ఈగలు పెరిగిపారిశుద్ధ్యం క్షీణించిందని మరికొందరు బాధితులు ఫిర్యాదు చేశారు. ఆక్రములను తొలగించాలని ఇంకొందరు కోరారు .తమకు నూతనంగా రోడ్లు డ్రైవ్ సదుపాయం కల్పించాలని పలువురు కోరారు. అలాగే వివిధ సమస్యలు ముఖ్యంగా త్రాగునీరు, వీధి బలుపుల సమస్య పరిష్కరించాలని కొందరు కోరారు. ప్రజా ఫిర్యాదులను కమిషనర్ శ్రీనివాసులు ఆలకించారు. పరిష్కార చర్యలకు అధికారులకు రిఫర్ చేశారు. బాధితులకు భరోసా ఇచ్చారు .శాఖల వారీగా అందిన ఫిర్యాదులను కమీషనర్ ప్రకటించారు. ప్రజా ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆయా శాఖలకు చెందిన అధికారులను కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. అలాగే డయల్ యువరు కమిషనర్ ద్వారా అందిన ఫిర్యాదులను కూడా పరిష్కారానికిసమాయాత్తమైనట్లు వెల్లడించారు.

# అసాంఘికకార్యకలాపాల పై ఉక్కు పాదం



**గుంటూరు డిసెంబర్ 29( లక్ష్యం న్యూస్)**

ఓల్డ్ గుంటూరు పోలీసు స్టేషన్ పరిధిలోనీప్రగతి నగర్ లో కార్డెన్ సెర్చ్నిర్వహించారు.28 వాహనాలు సీజ చేశారుసెర్చ్ లోఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్ మరియు వివిధ పోలీస్ స్టేషన్ CI లుపాల్గొన్నారుఅసాంఘిక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అజీజ్ సూచించారు. గంజాయి ,ఇతర మాదకద్రవ్యాలు వినియోగించిన, సేవించిన, అమ్మిన, కొనిన ఆ సమాచారం తమకు తెలపాలని కోరారు. అందుకు హెల్ప్ లైన్ నెంబర్ 112 ఉందని చెప్పారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని చెప్పారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పించే రౌడీషీటర్లు, ఇతర నేరస్తుల ఆగడాలను ఎప్పటికప్పుడు తమకు తెలియజేయాలని ఆయన అన్నారు. నేర నియంత్రణ, మాతక ద్రవ్యరాహిత జిల్లాగా గుంటూరును,ఈస్ట్ ను నిలబెట్టాలని, అందుకు ప్రజలంతా సహకరించాలని డి.ఎస్.పి కోరారు.అసాంఘిక నేరాలను అదుపు చేయటం కోసమే సెర్చ్ ఆపరేషన్ చేస్తున్నామనీ డి.ఎస్.పిఅజీజ్ వివరించారు.

# పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత




**తెనాలి డిసెంబర్ 29 (లక్ష్యం న్యూస్)**

విద్యార్థినీ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సాయి మంగా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కంకిపాటి రమేష్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక కొత్తపేటలోని దొడ్డపనేని ఇందిరా మునిసిపల్ బాలికోన్నత పాఠశాల లో పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న151 మంది విద్యార్థినీ లకు మండల విద్యాశాఖ అధికారి మేకల లక్ష్మీనారాయణ సాయి మంగ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కంకిపాటి రమేష్ కుమార్ లు స్టడీ మెటీరియల్ అందజేశారు.ఈ సందర్భంగా ఎం.ఇ.ఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్య వినయాన్ని సమాజంలో గౌరవాన్ని ఇస్తుందని విద్యార్థులు కృషి పట్టుదలతో విద్యలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు టి.రాఘవయ్య,వెల్ఫేర్ సొసైటీ సభ్యులు బి.సుధాకర్, సురేష్, రామకృష్ణారెడ్డి, ఓతుకోలు, మార్కండేయులు, అవధానుల సత్యదేవ్, సిహెచ్ వెంకట్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గృహాలు నిర్మించకపోతే చర్యలు తప్పవు

## - హౌసింగ్ డిఇఇ భాళోజి నాయక్



కాంట్రాక్టర్‌తో మాట్లాడుతున్న డిఇఇ

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

మాచర్ల మున్సిపాలిటీ పరిధిలో గత ప్రభుత్వ లేఔట్స్ లో మంజూరు అయినా ఆప్షన్ 3 ఇళ్ల పై మాచర్ల మండల హౌసింగ్ కార్యాలయం లో హౌసింగ్ డిఇఇ భాళోజి నాయక్ సమావేశం నిర్వహించారు. పనులు ఆపివేసిన కాంట్రాక్టర్స్ ఇళ్ల పనులు 15 రోజుల లో మొదలు పెట్టాలని, లేనిచో వారి పై ప్రభుత్వ ఆదేశాల మేరకు చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని,ఆన్లైన్ నందు వ్యత్యాసం ఉన్న నిర్మాణ దశలు త్వరగా పూర్తి చేయవలెనని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఇ.మరియ దాసు, వర్క్ ఇన్స్పెక్టర్లు అలీ, కిన్నెర తేజ, కాంట్రాక్టర్స్ పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పాత పథకాన్నే అమలు చేయాలి



తహశీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
ఉపాధి హామీ పథకాన్ని యధాతథంగా పాత పథకాన్నే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మాచర్ల నియోజకవర్గం లోని మండల కేంద్రాలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల నాయకత్వంలో సంబంధిత తాహశీల్దారులకు వినతిపత్రం అందజేశారు. మార్పులు చేసిన ఉపాధి హామీ పథకం వల్ల గ్రామాల్లో పేదలకు ఉపాధి కరువై వలసలు వెళ్లాల్సివస్తుందని, ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును చేర్చాలని, రాష్ట్రాల వాటా యధాతథంగా 10% ఉండాలని అందించారు. రాబోయే రోజుల్లో ఉపాధిహామీ పథకం కాపాడుకోవటం కోసం ఏఐసీసీ ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశంలోని గ్రామ గ్రామాన ఉద్యమాల చేస్తామని నియోజకవర్గ ఇన్చార్జి రామచంద్రారెడ్డి చెప్పారు. వినతి పత్రాలు అందించిన వారిలో కారంపూడి అధ్యక్షుడు రాజారావు మాస్టారు, రెంటచింతల మండల అధ్యక్షుడు దొడ్డా శ్రీనివాసరావు, దుర్గి మండల అధ్యక్షుడు చీమటా వెంకటేశ్వర్లు, మాచర్ల పట్టణ అధ్యక్షుడు కొమ్ము కోటేశ్వరరావు వున్నారు.

# 2030 నాటికి క్షయ వ్యాధిని అంతం చేయాలి... డాక్టర్ మానస



**తెనాలి డిసెంబర్ 29 (లక్ష్యం న్యూస్)**
స్థానిక గవర్నమెంట్ హాస్పటల్ నందు హ్యాండ్ ఎక్సరే మీద ట్రైనింగ్ కార్యక్రమంలో పాల్గొన్న గుంటూరు డిస్ట్రిక్ట్ టిబి కంట్రోల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మానస మాట్లాడుతూ 2030 నాటికి గుంటూరు జిల్లాలో క్షయ వ్యాధి లేకుండా నిర్మూలించేందుకు ప్రతి ఒక్క ఉద్యోగి బాధ్యతగా పనిచేయాలని పేర్కొన్నారు.హ్యాండ్ ఎక్సరే ట్రైనర్ సాయి మాట్లాడుతూ ఈ హ్యాండిల్ ఎక్స్ రే ని గ్రామాలలోని కి కూడా తీసుకుని వెళ్లి క్షయ వ్యాధి అనుమానిత ప్రజలకు కూడా ఎక్స్ రే తీయవచ్చు అని ఏ.ఐ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) ద్వారా వారికి టీబి ఉందో లేదో గుర్తించవచ్చని , క్షయ వ్యాధి ఉన్నట్లయితే వారికి మందులు వాడటం ద్వారా క్షయ వ్యాధిని అంతం చేయ వచ్చని, క్షయ వ్యాధిని అంతం చేయటంలో ఈ హ్యాండిల్ ఎక్స్ రే దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా టీబి ఎలిమినేషన్ ప్రోగ్రాం మెడికల్ ఆఫీసర్స్, ల్యాబ్ సూపర్వైజర్స్ ,ట్రీట్మెంట్ సూపర్వైజర్స్ ,టీబీ హెల్త్ విజిటర్స్, ప్రైవేట్ పబ్లిక్ కోఆర్డినేటర్ వి. రాజశేఖరం,డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సౌజన్య,డాట్ ప్లస్ సూపర్వైజర్,డి హెచ్ ఎక్స్ రే టెక్నీషియన్ అనిల్ తదితరులు పాల్గొన్నారు .

# అబాకస్ వేదిక్ మ్యాథ్స్ పోటీలలో గుడిబండ విద్యార్థి ప్రతిభ..






**మడకశిర డిసెంబర్ 29, లక్ష్యం న్యూస్.**
మడకశిర నియోజకవర్గం లోని గుడిబండలో ఉన్న సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 6 వ తరగతి చదువుతున్న వివేకానంద హిందూపురంలోని ఏ ఎం లింగన్న మెమోరియల్ హై స్కూల్ సేవా మందిరం నందు ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి అబాకస్ మరియు వేదిక్ మ్యాథ్స్ పోటీలలో పాల్గొని ఈ పోటీలలో జిల్లా స్థాయిలోనే వివేకానంద 2 వ స్థానంలో నిలిచి మంచి అద్భుతమైన ప్రతిభను కనపరిచాడు. ఈ విజయంతో వివేకానంద రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించడం పట్ల ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం మరియు వివేకానంద తల్లిదండ్రులు వివేకానంద ను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివేకానంద ఈ పోటీలో జిల్లా స్థాయిలో రెండవ స్థానం సంపాదించడం తమ పాఠశాలకు ఎంతో గర్వంగా ఉందని రాష్ట్రస్థాయి పోటీలలో కూడా మంచి విజయం సాధించి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు వివేకానందకు హృదయపూర్వక అభినందనలు తెలిపి ఆశీర్వదించారు.

# సిఐటియు మహాసభల జయప్రదం కోరుతూ బైక్



బైక్ ర్యాలీ చేస్తున్న దృశ్యం

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి**
ఈనెల 31వ తేదీ నుండి విశాఖపట్నంలో జరుగుతున్న సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలంటూ మాచర్ల డివిజన్ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మాచర్ల పురపాలక సంఘ కార్యాలయం సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ కొనసాగింది. ర్యాలీని ఉద్దేశించి సిపిఎం నాయకులు బండ్ల మహేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరంకుశ వైఖరి అవలంబిస్తూ కార్మిక హక్కులను కాల రాస్తున్నాయన్నారు. పోరాడి సాధించుకున్న హక్కులను కార్పొరేట్ల కోసం ప్రభుత్వాలు పణంగా పెడుతున్నాయని వాటిని కాపాడుకునేందుకు కార్మిక వర్గం ఒక్కతాటిపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో 31 నుండి నాలుగో తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే జాతీయ మహాసభలు కార్మిక వర్గం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలపై చర్చించనుందన్నారు మహాసభలను జయప్రదం చేసేందుకు ప్రతి కార్మికుడు కదలాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వై సురేష్ వేముల వెంకట్రావు వెంకటరత్నం శోభన్ కుమార్ బత్తుల మహేష్ తదితరులు పాల్గొన్నారు

# మీకోసం అర్జీల పై ప్రత్యేక చర్యలు చేపట్టాలి






**మచిలీపట్నం డిసెంబర్ 29 లక్ష్యం న్యూస్**
ప్రజల నుండి అందే మీకోసం అర్జీల పట్ల ప్రత్యేక ప్రాధాన్యత వహించి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, కేఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, డి.ఎస్.పి శ్రీనివాసరావులతో కలసి మీకోసం---- ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను జిల్లా కలెక్టర్ ఎంతో ఓపికగా ఆలకించి, సంబంధిత అధికారులను పిలిపించి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.ఆ ప్రకారం కలెక్టరేట్లో మొత్తం 152 అర్జీలు జిల్లా యంత్రాంగం స్వీకరించింది. అందులో కొన్నింటి అర్జీల వివరాలు ఇలా ఉన్నాయి: గన్నవరం మండలం కేసరపల్లికి చెందిన గుండా పండుబాబు తనకు 2023లో గన్నవరం విమానాశ్రయం ఎదురుగా లారీ ప్రమాదం జరిగి కాలు పోయిందని, తాను మొబైల్ దుకాణం నడుపుకుంటున్నానని, 85% సదరం వికలత్వ ధ్రువీకరణ పత్రం డాక్టర్లు ఇచ్చారని, వికలాంగుల పింఛను కోసం గత 2 సంవత్సరాలుగా తిరుగుతున్న రాలేదని, ఇకనైనా దయచేసి వికలాంగుల పింఛను మంజూరు చేయాలని కోరుతూ అర్జీ అందజేశారు.గన్నవరంకు చెందిన తిరివీధి లక్ష్మి, లాం లలిత మాట్లాడుతూ తాము ఎస్సీ కాలనీకి చెందిన వారమని స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నామని తమ ప్రమేయం లేకుండానే తమ పేరుతో బ్యాంకు రుణాలు సంఘం లోని ఇతర సభ్యులు తీసుకున్నారని తమకు ఇవ్వలేదని, ఇందులో ఏపిఎం, సి.సి., పుక్కి బుక్ కీపర్ ఒకటై ఇదంతా జరిగిందని ఫిర్యాదు చేస్తూ తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ అందజేశారు. కృష్ణాజిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సేకుబోయిన సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గతంలో వంట గ్యాస్ వినియోగదారులకు సిలిండర్ను ఇంటి వద్ద డెలివరీ చేసిన సమయంలో కాటా పెట్టి ఇచ్చేవారని, ప్రస్తుతం ఈ పద్ధతి అమల్లో లేకపోవడంతో సిలిండర్లో వంట గ్యాస్ తక్కువగా ఉండడంతో వినియోగదారులు తీవ్రంగా నష్టపోతున్నారని, గతంలో మాదిరిగా మరల వంట గ్యాస్ వినియోగదారులకు తూకం చూపించి ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి పవన్ కుమార్, సహాయ కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పునరుద్ధరించి బలోపేతం చేయాలని, పనిదినాలు 100 రోజులకు నుంచి 200 రోజులకు పెంచాలని, కనీస వేతనం 700 రూపాయల కంటే తక్కువ కాకుండా చూడాలని, వేతనాలు రోజువారి లేదా వారాంతపు చెల్లింపులతో ఆలస్యం లేకుండా చెల్లించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎంతో శ్రమకోర్చి జిల్లా కేంద్రానికి వస్తున్నారని, వారి సమస్యలను ఫిర్యాదులను సానుకూలంగా సకాలంలో పరిష్కరించేందుకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చే ప్రజల అర్జీలను కూడా ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలన్నారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరికైనా పదోన్నతులు కానీ, ఇంక్రిమెంట్లు గానీ ఇవ్వవలసిన ఉంటే వాటికి సంబంధించి ఉత్తర్వులు సిద్ధం చేయాలని, వారికి నూతన సంవత్సర సందర్భంగా జనవరి ఒకటో తేదీన ఆ ఉత్తర్వులు అందజేసే ఏర్పాటు చేయాలన్నారు. అంతే కాకుండా ఏ కార్యాలయంలోనైనా ఏమైనా సమస్యలు ఉంటే ఉద్యోగులను పదేపదే తిప్పుకోకుండా వెంటనే పరిష్కరించాలన్నారు. వచ్చే 2026 నూతన సంవత్సరం ఎవరు కూడా పూల బొకేలు గానీ మిఠాయిలు గాని తీసుకురావద్దని అవసరమైన వారికి కాస్త సహాయం చేయాలని హితవు పలుకుతూ, ఈసారి వినూత్నంగా “కృష్ణ సంకల్పం “ పేరుతో బాలికల కోసం శానిటరీ నాప్కిన్ ఇన్సినిరేటర్లు, క్రింద కూర్చుని చదువుకునే విద్యార్థులకు ఎత్తయిన బల్లలు వంటి సౌకర్యాలను అందించేందుకు ముందుకు రావాలన్నారు. పిఎం ఎఫ్ఎంఈ , పి ఎం ఈజిపి పథకాల కింద ఏమైనా సమస్యలు ఇంకా ఆపరిష్కృతంగా ఉన్నాయా అని విచారిస్తూ జిల్లాలో పరిశ్రమలు నెలకొల్పే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అన్ని విధాల సదుపాయాలు కల్పించి ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎటువంటి అంతరాలు లేకుండా సకాలంలో అనుమతులు మంజూరు చేయాలన్నారు. ఇచ్చిన లక్ష్యాలను జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ తో సమన్వయం చేసుకొని ఈ ఆర్థిక సంవత్సరంలోని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కలెక్టరేట్లో “ అమృత కృష్ణ “ పేరుతో సంక్రాంతి లోపే శుద్ధ నీటిజలం కేంద్రాన్ని నెలకొల్పేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గూడూరు మండలం పిన గూడూరు లంక లో ఆదర్శ రైతు విజయరామ్ నిర్వహిస్తున్న సౌభాగ్యం నమూనా అర్హాలు సేద్యం చేయుటకు ఆసక్తి ఉన్న ఔత్సాహిక రైతులను పెద్ద



ఎత్తున గుర్తించి శిక్షణ ఇప్పించేందుకు కృషి చేయాలన్నారు .రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల కలెక్టర్ల కాన్ఫరెన్స్లో సూచించిన విధంగా ఇతర జిల్లాల్లో అమలు చేస్తున్న ఉత్తమ విధానాలను మన జిల్లాకు అనువుగా అమలు చేసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించి సజావుగా అమలయ్యేలా చొరవ చూపాలన్నారు. ఎనికె పాడు సొరంగం మూసివేయకముందే దాని దిగువనున్న అన్ని వేసవి మంచినీటి చెరువులను పూర్తిగా నింపుకోవాలన్నారు. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కీలక పనితీరు సూచికలు (కేపిఐ) ఇతర జిల్లాలతో సరిపోల్చుకొని లోతుగా అధ్యయనం చేసి డేటా వివరాలు సరిగా అప్లోడ్ చేశారా లేదా గమనించుకోవాలన్నారు. ఈసారి జనవరి ఒకటో తేదీ నూతన సంవత్సరం అయినందున ముందుగానే ఈనెల 31వ తేదీన బుధవారం నాడు లబ్ధిదారులందరికీ పింఛన్లు పంపిణీ చేయాలని, ఇందుకోసం ముందుగానే కావలసిన నిధులను బ్యాంకుల నుండి తెచ్చుకొని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. గృహ నిర్మాణ పథకంలో దశలవారి పురోగతి ఎప్పటికప్పుడు సాధించేందుకు పనులు వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొంది విజయవంతంగా నడుస్తున్న యూనిట్ల వివరాలను సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, డి.ఎస్.ఓ మోహన్ బాబు, డ్వామా, డి ఆర్ డి ఏ పీడీలు శివప్రసాద్, హరిహరనాథ్, డిఎంహెచ్ఓ డాక్టర్ యుగంధర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమశేఖర్, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, ఉద్యాన అధికారి జే.జ్యోతి, డిపిఓ డాక్టర్ జై అరుణ, ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, బీసీ సంక్షేమ అధికారి రమేష్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో గ్రామాలకు మహర్దశ - ఎమ్మెల్యే కొండయ్య







**చీరాల డిసెంబర్ 29 లక్ష్యం న్యూస్**
గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య అన్నారు. సోమవారంమండలం పరిధిలోని బుర్లవారిపాలెం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో నూతన పంచాయతీ భవనం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు రూ.55 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే రూ.35 లక్షలతో నూతన పంచాయతీ భవనం, ఇంకా అంతర్గత రవాణా సౌకర్యాల మెరుగుదలకు రూ.33 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసినట్లుగా వెల్లడించారు. ఈ మూడు పనులకు గాను రూ.1.23 కోట్ల వ్యయం అవుతుందనీ గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకే తమ ప్రభుత్వం కంకణం కట్టుకుందని అన్నారు. బుర్లవారిపాలెం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.కార్యక్రమంలో చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం బుర్రవారిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు బుర్ల రాంబాబు , ఎంపీడీవో విజయ జె.ఇ రామచంద్రుడు , ఏఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, చీరాల పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్,బుర్ల వెంకటరావు , బొంత గొర్ల రాధా, రజన్, భాను వివిధ ఉన్న నాయకులు కూటమి నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాచు మత్స్యకారులకు లాభదాయకం - కలెక్టర్

**బాపట్ల బ్యూరో డిసెంబర్ 29 లక్ష్యం న్యూస్దం**
మత్స్యకారులకు అదనపు ఆదాయం కల్పించే దిశగా ప్రభుత్వం నాచు మొక్కల పెంపకం ప్రాజెక్టును రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభిస్తోందని కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు.సముద్రంలో నాచు మొక్కల పెంపకం జిల్లాల విస్తారంగా చేపట్టాలని కలెక్టర్ అన్నారు. సోమవారం మత్స్యశాఖ జిల్లా స్థాయి కమిటీ సమావేశం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది.మత్స్యకారులకు అదనపు ఆదాయం కల్పించే దిశగా ప్రభుత్వం ఆలోచించి ఈ ప్రాజెక్టును ఆవిష్కరించిందన్నారు.నాచుముక్కల పెంపకం ద్వారా మత్స్యకారులకు చేయూతను అందించేందుకు రాష్ట్రమంతా ఈ ప్రాజెక్టును ప్రారంభిస్తోందని కలెక్టర్ చెప్పారు. తీర ప్రాంతాలలో మత్స్యకారులకు ఈ నాచు మొక్కల పెంపకం ఆదాయ వనరుగా మారుతుందన్నారు. యూనిట్ స్థాపనకు ప్రభుత్వమే నూరు శాతం రాయితీపై నిధులు కేటాయిస్తారన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన




కింద 40శాతం రాయితీ కేంద్రం నుంచి లభిస్తుందన్నారు. మిగిలిన 60శాతం నిధులను గ్రీన్ క్లైమేట్ ఫండ్, అప్పడా ద్వారా లబ్ధిదారుడికి ఉచితంగా అందిస్తామని కలెక్టర్ చెప్పారు. తీర ప్రాంతంలోని లబ్ధిదారులందరూ ఈ పథకాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో 50 యూనిట్లు స్థాపించాలని లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. ఇందులో భాగంగా చిన్నగంజాం మండలం ఏటిమెగ గ్రామంలో లబ్ధిదారులకు ఈ పథకాన్ని వర్తింపజేయడానికి



అధికారికంగా ఆమోదిస్తున్నట్లు చెప్పారు. ఒక్కొక్కరికి రూ.16వేలు నగదు ఇస్తామని తెలిపారు. మత్స్యకారులు తక్షణమే యూనిట్లు ఏర్పాటు చేసుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నూరు శాతం సబ్సిడీతో అందిస్తున్న ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో మత్స్యశాఖ జిల్లా అధికారి గాలి దేవుడు,డీ ఆర్ డీ ఏ పీడీ లవన్న, కమిటీలోని వివిధశాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అనధికార లే అవుట్లు, భవనములను క్రమబద్దికరించుకోవాలి

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 1985-2025 వరకు ఉన్న అనధికార లే అవుట్లు, అనధికార కట్టడములను క్రమబద్దికరించుటకు ఉత్తర్వులు జారిచేసియున్నారని మున్సిపల్ కమీషనర్ వేణుబాబు తెలిపారు. మాచర్ల పట్టణంలో అనధికార లే అవుట్లు తేది:31-05-2025 నాటికీ కొనుగోలు చేసిన ప్లాట్లను, తేది:31-08-2025 లోగ అనధికారకంగా నిర్మించిన భవనములను, భవన యజమానులు ఈ స్కీం ద్వారా క్రమబద్దికరించు కొనవలసినదిగా కోరారు. లేని యెడల ప్రభుత్వం తీసుకొను కఠిన చర్యలకు మీరే బాధ్యులు అవుతారని వివరించారు . మాచర్ల పట్టణము లో సుమారు 13 అనధికార లే అవుట్లు నిర్మించుట జరిగిందని, సుమారు 1100 భవనములు అనధికరకముగా నిర్మించుకోనుట లేదా పై అంతస్తులు నిర్మాణం జరిగాయన్నారు. వీరందరికీ బిఆర్ఎస్ మరియు ఎల్ఆర్ ఎస్ ల ద్వారా క్రమబద్దికరించుకోవాలని నోటీసులు జారి చేస్తున్నట్లు తెలిపారు. కావున మాచర్ల పట్టణ ప్రజలు ఈ అవకాశమును సద్వినియోగ పరచుకోని పట్టణాభివృద్ధికి తోడ్పడవలసినదిగా కమీషనర్ వేణుబాబు కోరారు.



మున్సిపల్ కమీషనర్ వేణుబాబు

# పాఠశాలల్లో శక్తి టీం అవగాహన కార్యక్రమాలు







**పర్చూరు డిసెంబర్ 29 లక్ష్యం న్యూస్**

పోలీసు ఉన్నతాధికారుల సూచనల మేరకు బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం ఇంకొల్లు మండలంలోని ఆయా పాఠశాలలలో సోమవారం శక్తి టీం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ చీరాల డిఎస్పి మోయిన్ సూచనలతో ఇంకొల్లు మండలంలోని గొల్లపాలెం ఎంపీపీ స్కూల్, కొనికి పల్లి, కట్ట వారి పాలెం, నల్ల తోటి వారి పాలెం గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు శక్తి టీం సుబ్బారావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో గుడ్డు టచ్ బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, నార్కో టెస్ట్, బాల్య వివాహాలు, విద్యార్థులు రోడ్డు దాటే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, అగంతకులు లేదా గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చే తినుబండారాలను తీసుకోకుండా అనుసరించాల్సిన పద్ధతులు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న చిన్న ప్రదర్శనలు చేపట్టి విద్యార్థులకు బోధపడేలా అవగాహన కార్యక్రమాలను చేపట్టటం జరిగింది. అదే సమయంలో తల్లిదండ్రులతో విద్యార్థులు ఎలా గౌరవమైన మంచి ప్రవర్తన కలిగి ఉండాలో విశదపరిచారు. బాల్యవివాహాలు వాటి దుష్పరిణామాలను విద్యార్థులకు తెలియజేశారు. అలానే సెల్ఫోన్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను విద్యార్థులకు విపులీకరించారు. ఎప్పుడైనా అనుకోని సంఘటనలు లేదా విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు విద్యార్థులు తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయులు లేకుంటే శక్తి టీంలకు ఎలా సమాచారం అందించాలో కూడా బోధపరచారు.ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో భద్రతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా శక్తి టీం పలు సూచనలు చేస్తూ పనిచేస్తాయని శక్తి టీం సభ్యులు సుబ్బారావు తదితరులు పేర్కొన్నారు .

# ప్రజల ప్రాణ రక్షణ కోసం జిల్లా ముఖ్య కేంద్రంలో హెల్త్ ఆఫీసర్ను నియమించాలి... లంకిశెట్టి డిమాండ్.



**మచిలీపట్నం, డిసెంబర్ 29: లక్ష్యం న్యూస్**

కృష్ణా జిల్లా ముఖ్య కేంద్రం మచిలీపట్నం కార్పొరేషన్ లో ఎంతోకాలంగా ఖాళీగా ఉన్న హెల్త్ ఆఫీసర్ పోస్టును తక్షణమే భర్తీ చేయాలని జిల్లా కలెక్టర్ ను మచిలీపట్నం అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ డిమాండ్ చేశారు. సోమవారం మచిలీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ మచిలీపట్నంలో బిర్యాని పాయింట్లు, ఐస్ క్రీమ్ బళ్ళు, బాదంపాలు బళ్ళు విపరీతంగా పెరిగిపోయి నిలవ మాంసంతో కల్తీ పిండి పదార్థాలతో వంటలు చేస్తూ ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్న హోటల్లో రెస్టారెంట్లపై పర్యవేక్షణ చేయడానికి కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ లేకపోవడం దారుణమని బాలాజీ విమర్శించారు. ఇన్న దురుపేటలోని కబేలాని ఎప్పుడో మూసివేసారని, అనధికారికంగా మేక మాంసాన్ని అమ్ముతూ అధికారులు చూస్తూ ఊరుకోవడం ఎంతవరకు సమంజసం అని బాలాజీ ప్రశ్నించారు. గతంలో పురపాలక సంఘం స్టాంపింగ్ లేకుండా మాంసం అమ్మకాలు జరిగేవి కావని ప్రస్తుతం ఆ నిబంధన పాటించడం లేదని బాలాజీ అన్నారు. మచిలీపట్నంలో ఐస్ క్రీములు మిఠాయిలు పేర్లతో కల్తీ పదార్థాలు చేర్చి తయారు చేయడం వల్ల కూడా ప్రజలు తమ ఆరోగ్యాన్ని నష్టపోతున్నారని బాలాజీ అన్నారు. మచిలీపట్నంలో అనేక పాఠశాల వద్ద డూప్లికేట్ పిల్లల స్వీట్లు అమ్మి సొమ్ము చేసుకుంటున్న పట్టించుకునే అధికారి లేదని బాలాజీ అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే హెల్త్ ఆఫీసర్ పదవి గత 24 నెలలు పైగా ఖాళీగా ఉందని బాలాజీ అన్నారు. హెల్త్ ఆఫీసర్ నియామకంపైమేయర్ మరియు ఇతర కార్పొరేటర్లు కూడా స్పందించవలసిన అవసరం ఉందని బాలాజీ అన్నారు. తక్షణమే హెల్త్ ఆఫీసర్ ని నియమించి మచిలీపట్నం ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని లేకపోతే రాష్ట్ర హైకోర్టు ద్వారా న్యాయపోరాటం చేయవలసి వస్తుందని బాలాజీ జిల్లా కలెక్టర్ కి తెలియజేశారు.

# సింహాచలం దేవస్థాన భూములపై విశ్వ హిందూ పరిషత్ ఆందోళన.

**గుంటూరు :డిసెంబర్ 29(లక్ష్యం న్యూస్ )**

గుంటూరు జిల్లా కలెక్టర్ ద్వారా గుంటూరు విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు కార్యదర్శి సిహెచ్ నిరంజన్ రావు పత్తిపాటి మాధవశర్మలు సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి వినతి పత్రం సమర్పించారు ఈ వినతి పత్రంలో వీరు పేర్కొన్న విషయాలు ఇలా ఉన్నాయి గత కొంతకాలంగా సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థాన కి సంబంధించిన విశాఖపట్నం జిల్లా విశాఖపట్నం రూరల్ మండలం. కి సంబంధించిన సర్వే నెంబరు 275లో 150 య కరాలు మరియు మధురవాడ గ్రామానికి చెందిన సర్వేనెంబర్ 420 మరియు 424 కు సంబంధించిన 106 ఎకరాల 47 సెంట్లు ఎకరముల భూమిని వేరసి మొత్తం 256 ఎకరాల 47సెంట్లు ఆలయ భూములను ఏపీఐఐసీ కి ప్రభుత్వ అప్పగించటం మరియు విశాఖపట్నం జిల్లా వేములవాడ మండలం గొల్లల పాలెం సర్వేనెంబర్ 35 నందు 271 ఎకరములు మల్కాపురం గ్రామ సర్వేనెంబర్ 14 లో 25 ఎకరాలు మొలగాడ గ్రామాల్లో 35 ఎకరాలు గాజువాక గ్రామంలో ఆర్ఎస్ నెంబర్ 86 లో 40 ఎకరాలు మొత్తం నాలుగు గ్రామాలు కలిపి సుమారు 370 ఎకరాల 90 సెంట్లు భూమిని ఆలయానికి భూమార్పిడి ద్వారా అందజేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నట్టుగా తెలియ వస్తుంది ఈ విషయం విశాఖపట్నం జిల్లా కలెక్టర్ మరియు వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు ద్వారా మరియు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా విశాఖపట్నం జిల్లా కలెక్టర్



ఏపీఐఐసీ మంగళగిరి తో మరియు ఆర్డిఓ విశాఖపట్నం మధ్య జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు ఈ నిర్ణయాన్ని విశ్వ హిందూ పరిషత్ తీవ్రఅభ్యంతతెలుపుతుందని తెలిపారు సాధారణ ప్రయత్నం చట్ట విరుద్ధమే కాకుండా పూర్వపు ఏ నామ దారులు ఏ లక్ష్యంతో స్వామివారికి ఈ ఆస్తులు కలగజేశారో ఆ లక్ష్యానికి విరుద్ధంగా వెళ్ళటం చెత్త ప్రకారంగానే కోర్టుల తీర్పు ప్రకారంగానీ ధార్మికంగా నైతికంగా ప్రభుత్వానికి ఎటువంటి హక్కు లేదన్నారు ఇప్పటికీ 1987 ఎండోమెంట్ చట్టము సక్రమంగా చిత్తశుద్ధితో అమలు చేయనందున శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం కి సంబంధించిన సుమారు పదివేల ఎకరాలు పైగా భూములు ఆక్రమణ అన్యాక్రాంతాలు అయినయ్ అన్నారు గృహాలు వాణిజ్య సముదాయాలు చర్చిలో మసీదులు ఈ దేవస్థాన భూముల్లో కట్టడం జరిగిందని పేర్కొన్నారు దీనిపై అనేక మార్లు వేసిన కమిటీలు నిష్ప్రయోజనమై సోమవారస్తులు ఏమాత్రం కాపాడలేకపోయినవి అని ఆవేదన చెందారు హిందూ దేవాలయాల భూములు కాపాడటంలో ప్రభుత్వాల యొక్క నిర్లక్ష్యం నిష్క్రియాత్మకత్వం వ్యతిరేకిస్తూ హిందూ దేవాలయాల స్వయం ప్రతిపత్తిని కల్పిస్తూ వాటిని హిందూ సమాజానికి అప్పగించే విధంగా చట్ట సవరణ చేయాలనీ డిమాండ్ చేస్తూ ఈ సంవత్సరం జనవరి 5న విశ్వహిందూ పరిషత్ నిర్వహించిన హైందవ శంఖారావం సభ హిందువుల్లో దేవాలయాల సంరక్షణ పట్ల జాగరణ చైతన్యం కలిగించాయి అని అన్నారు. అలాగే విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి ఎంత మాత్రం వ్యతిరేకం కాదన్నారు అయినప్పటికీ రాష్ట్ర శాసనసభ చేసిన ఎండోమెంట్ చట్టం 1987 కి వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు దేశంలోని వివిధ కోర్టులే కాకుండా సుప్రీంకోర్టు లోపల ఇచ్చిన అనేక తీర్పులకు విరుద్ధంగా ఉన్నాయి మధురవాడ గ్రామం లో అత్యంత విలువైన స్వామి వారి భూములను ప్రైవేటు సంస్థల వ్యాపార లావాదేవీల కొరకు అప్పగించడం సరి అయిన చర్య కాదని పేర్కొన్నారు ఎక్కడో విలువ లేని భూములకు సమాంతరంగా ఆలయ భూములను తీసుకోవటం సరైన చర్య కాదన్నారు ఈ విధంగా భూమార్పిడి చేయట హిందువుల మనోభావాలు దెబ్బతీయటమేనన్నారు హిందూ దేవాలయాల భూములు కాపాడుతున్నామన్న ప్రభుత్వం హిందూ దేవాలయాల భూములను అన్యాక్రాంతం చేయటం ఎంత మాత్రం సరైన చర్య కాదన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం ఈ భూమార్పిడి ఆలోచన ఆలయ భూములను అన్యాక్రాంతం చేసే ఆలోచన మానుకోవాలని హెచ్చరించారు ఇటువంటి చర్యలను తక్షణం విరమిచ్చుకోవాల్సిందిగా విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తుందన్నారు

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై నిఘా.... యస్.ఐ యన్.సి.ప్రసాద్.

**కొల్లిపర డిసెంబర్ 29 (లక్ష్యం న్యూస్)**



మండలంలోని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై నిఘా పెట్టిన కొల్లిపర ఎస్ఐ ఎన్ సి ప్రసాద్. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ఉన్న ఆరుగురి ని పట్టుకుని వారిపై కేసులు నమోదు చేసిన యస్.ఐ యన్.సి.ప్రసాద్. కొల్లిపర మండలంలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారి పై కఠిన చర్యలు ఉంటాయని ఎక్కడైనా కాలువ కట్ల పై, రోడ్ల పక్కన, ఖాళీ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కొల్లిపర యస్ ఐ హెచ్చరించారు. ప్రతి రోజు కూడా మండలంలోని అన్ని గ్రామాల్లో సాయంత్రం వేళల్లో మా పోలీస్ గస్తీ తిరుగుతుందని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారు కనిపిస్తే వారిపై కేసులు నమోదు చేసి కోర్ట్ లో హాజరు పరచడం జరుగుతుందని తెలియజేశారు. మందుబాబులు బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం వలన తోటి ప్రజలకు వారి వలన చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. ఈ విషయాన్ని గమనించి పబ్లిక్ ప్రదేశాల్లో మద్యం సేవించటం మానుకోవాల్సిందిగా కొల్లిపర యస్.ఐ ఎన్ సి.ప్రసాద్ మందు బాబు లకి, ఆకతాయి కుర్రోళ్ళకి తెలియజేసారు. జాగర్తగా ఉండాలి అని హెచ్చరించారు.

# మాజీ కౌన్సిలర్ లెనిన్‌బాబు మృతి



లెనిన్‌బాబు(53)

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

పట్టణ టిడిపి నాయకులు మాజీ కౌన్సిలర్ కొండూరి లెనిన్‌బాబు(53) గుండెపోటుతో సోమవారం మృతిచెందారు. గూడూరులో ఉద్యోగం చేస్తున్న కుమార్తెను ఒదిలిపెట్టేందుకు లెనిన్‌బాబు భార్య పీర్‌బి, కూమార్తెతో కలసి కారులో గూడూరు వెళ్లారు. కుమార్తెను డ్రాప్ చేసి తిరుగు ప్రయాణమవ్వగా లెనిన్‌బాబుకు తీవ్రంగా చాతీ నొప్పి రావటంతో గూడూరు ఆసుపత్రికి చేరారు. అక్కడే చికిత్స పొందుతూ మృతిచెందాడు. లెనిన్‌బాబు పట్టణంలో కీలక రాజకీయ నాయకుడుగా వున్నాడు. రెండు పర్యాయాలు కౌన్సిలర్‌గా పనిచేశారు. లెనిన్ మృతి పట్ల టిడిపి నాయకులు, కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు.

# వివేకానంద డిగ్రీ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం

**చల్లపల్లి : డిసెంబర్ 29 లక్ష్యం న్యూస్**

చల్లపల్లి శ్రీవివేకానంద డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో, చల్లపల్లి రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ నిర్వహణలో సోమవారం మెగా రక్తదాన శిబిరం జరిగింది. చల్లపల్లి తహసీల్దార్ డి.వనజాక్షి ముఖ్య అతిధిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన యువతను అభినందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, రక్తదాన ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలనీ, రక్తదానం ప్రాణదానంతో సమానమని తెలిపారు. రక్తదాన శిబిర నిర్వహణకు సహకరించిన కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్ ను రెడ్ క్రాస్ సంస్థ తరపున ఘనంగా సన్మానించారు. మొత్తం 31మంది విద్యార్థులు రక్తదానం చేశారు. పట్టాభి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వైద్యులు డాక్టర్ హనుమంతయ్య విద్యార్థులను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఘంటసాల కృష్ణమోహన్, రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, ప్రిన్సిపాల్ పెమ్మసాని రమేష్ బాబు, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి పి.శంకర్, రెడ్ క్రాస్ ప్రతినిధులు టి.సాంబశివరావు, బళ్లా మదుసూధనరావు, ఆకురాతి హరిప్రసాద్, పెనుమూడి శ్రీనివాసరావు, ఆకుల సుధీరకుమార్, హెచ్డిఎఫ్ సి బ్యాంకు ప్రతినిధి ప్రవీణ్ తదితరులు పాల్గొని పర్యవేక్షించారు.



# దేశ సమస్యల పరిష్కార సంజీవని కాంగ్రెస్ పార్టీలి చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ.



**చిలకలూరిపేట డిసెంబర్ - 29, (లక్ష్యం న్యూస్ ):-**

భారతదేశ చరిత్రలో శ్రీరాముడు, మౌర్యులు గుప్తుల పాలన స్వర్ణ యుగమని కీర్తించబడితే స్వాతంత్రానంతర భారత దేశ చరిత్రలో కాంగ్రెస్ పార్టీ పాలన స్వర్ణ యుగం వంటిదని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ అన్నారు. కాంగ్రెస్ పార్టీ 140 వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమం కార్యాలయం వద్ద ఘనంగా జరిగింది. కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండాను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ ఆవిష్కరించారు. కాంగ్రెస్ జెండా దేశానికి, దేశ ప్రజలకు అండ అనే నినాదం సుపరిపాలన అందించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ రుజువు చేసిందని అన్నారు. భిన్న మతాలు భిన్న కులాలు భిన్న భాషలు భిన్న సంస్కృతుల మిళితమైన భిన్నత్వ భారతాన్ని ఏకత్వభారతంగా మార్చిన ఘనత భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చరిత్రే స్వాతంత్ర్య నంతర భారతదేశ చరిత్రని పలువురు వక్తలు విశ్లేషణాత్మకంగా వివరించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు ఓటములను సమంగా స్వీకరిస్తుందని గెలిస్తే పొంగిపోదు ఓడితే కృంగిపోదు అనేది జగమెరిగిన సత్యం అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ భారతదేశానికి ఏం చేసింది అని ప్రశ్నించే నరేంద్ర మోడీ గారు తన 11 సంవత్సరాల పాలనా కాలంలో ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు అభివృద్ధి భారతాన్ని అప్పుల భారతం గా మార్చిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకే దక్కిందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చే రెడ్డి శ్రీరామ్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు రెడ్డెం నర్సిరెడ్డి, షేక్ వంకాయలపాడు బాజీ నాదెండ్ల, ఎడ్లపాడు మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ బాజీ సాగి నరసింహారావు రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ నస్రుద్దీన్ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు కళ్యాణం రాఘవయ్య న్యాయవాది ఎప్పాల అంజిరెడ్డి మైనారిటీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ లాలూ సలాం, మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు షేక్ అక్బర్, షేక్ ఫక్రుద్దీన్ షేక్ బషీర్, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శులు తాళ్లూరి నాగేశ్వరరావు మంగళగిరి శ్రీనివాసరావు, ఎస్సీ నాయకులు పల్లె పోగు రాజు, సంపంగి రావు, ప్రత్తిపాటి కోటయ్య యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కారుచోల స్వప్న కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల వెంకటరత్నం, దాసరి శ్యాం బాబు షేక్ మునీర్, ఉప్పు రామకృష్ణ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా జరిగిన భారతీయ జీవిత బీమా సంస్థ నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇన్సూరెన్స్ వర్కర్స్ సెంట్రల్ కమిటీ

**అవనిగడ్డ డిసెంబర్ 29 లక్ష్యం న్యూస్**

భారతీయ జీవిత బీమా సంస్థ నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇన్సూరెన్స్ వర్కర్స్ సెంట్రల్ కమిటీ మీటింగ్ మహారాష్ట్రలోని శంభాజీ నగర్ లో బజాజ్ భవనం సమావేశ మందిరం నందు 2025 డిసెంబర్ 28 29 తేదీల్లో అట్టహాసంగా జరిగిందని భారతీయ జీవిత బీమా సంస్థ దక్షిణ మండల నేషనల్ ఆర్గనైజేషన్ ఇన్సూరెన్స్ వర్కర్స్ కార్యదర్శి అద్దంకి సాంబశివరావు సోమవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశానికి దేశంలోని వివిధ జీవిత బీమా సంస్థ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మరియు సెంట్రల్ కమిటీ మెంబర్స్ హాజరైన ఈ సమావేశంలో వివిధ అంశాలపై ప్రభుత్వ యాజమాన్యంతో చర్చించవలసిన విషయంల గురించి ప్రస్తావించడం జరిగినది. అందులో ముఖ్య 1. భారతీయ జీవిత బీమా సంస్థ దక్షిణ మండల పరిధిలోని సికింద్రాబాద్ ... హైదరాబాద్ డివిజన్లో 1996 నాలుగో తరగతి ఉద్యోగుల నోటిఫికేషన్ ప్రకారము ఎంపికైన ఉద్యోగులకు తక్షణమే పూర్వ పెన్షన్ విధానము కల్పించాలని GO MS NO. 57 ప్రకారము కొన్ని సమస్యలలో పూర్వ పెన్షన్ కనిపించిన విధంగా వీరికి కూడా కల్పించాలని సూచించారు. 2. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి విధానాన్ని 100 శాతం జీవిత బీమా సంస్థలు పెంచడాన్ని వ్యతిరేకించారు. 3. ఎల్ఐసి కార్యాలయంలో మూడో తరగతి ఉద్యోగుల సంఖ్య పేరుగుట కొరకు సత్వరమే అసిస్టెంట్ నోటిఫికేషన్ రిలీజ్




చేయాలని తీర్మానించారు. 4. ఎల్ఐసి కార్యాలయంలో ఓవర్ టైం పని చేసే విధానం వ్యతిరేకించాలని తీర్మానించారు. 5. ఈ సమావేశంలో నేషనల్ ఆర్గనైజేషన్ ఫౌండర్ అయినటువంటి శ్రీ భావనారాయణ గారికీ మరియు భారతీయ బీమా సంస్థలు అగ్ని ప్రమాదానికి గురి అయ్యి మరణించిన మహిళ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ లకు సంతాపం తెలియజేశారు. అంతేకాకుండా రాబోయే కాలంలో ఉమెన్స్ కన్వెన్షన్ జనవరిలో 2026 లోనూ, ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ క్లాసులు మహారాష్ట్రలోని కొలహపూర్ డివిజన్లో మార్చి 8, 9 తేదీలలో నిర్వహించినట్లు ఈ కార్యక్రమంలో నిర్ణయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జీవిత బీమా సంస్థను ముందుకు తీసుకెళ్లే దిశగా ఉద్యోగులు



అహర్నిశలు పాటుపడాలని మరియు తమకు కేటాయించిన పనిని సత్వరమే పూర్తి చేయాలని పెద్దలు సూచించారు

## జనవరి 3,4 తారీఖులలో వివిఐటియూలో
## " ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్" సమావేశాలు



**పెదకాకాని,డిసెంబర్ 29 లక్ష్యం న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చరిత్రపై పరిశోధనలు ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేయబడ్డ ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ 48వ వార్షిక సమావేశాలు వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్శిటి నందు జనవరి 3,4 తారీఖులలో నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డావ మొవ్వా శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సమావేశాలకు సంబంధించిన ప్రచార ప్రతులను వివిఐటి విశ్వవిద్యాలయం ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, ప్రో-ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్, వైస్ ఛాన్సలర్ ప్రొవ కొడాలి రాంబాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా మొవ్వా శ్రీనివాసరెడి మాట్లాడుతూ వైజ్ఞానిక పద్ధతులలో చరిత్ర అధ్యయనాన్ని ప్రోత్సహించడం, ఆంధ్రప్రదేశ్ లో చరిత్ర పరిశోధనల ప్రగతిని మూల్యాంకన చేయడం ఈ సమావేశాల ముఖ్య ఉద్దేశం అని అన్నారు. అవగనిగడ్డ శాసనసభ్యులు, భాషా సేవకులు డావ మండలి బుద్ధప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై రెండు రోజుల పాటు జరగనున్న ఈ సమావేశాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశాలకు దేశవ్యాప్తంగా 200 మంది ప్రతినిధులు హాజరవుతారనీ, ఆధునిక చరిత్ర, సాంకేతికత, సామాజిక అంశాలపై పరిశోధనా పత్రాల సమర్పణ మరియు చర్చలు నిర్వహించబడతాయని వివరించారు.ఈ కార్యక్రమంలో పాలకసభ్యురాలు వాసిరెడ్డి ప్రత్యూష, రిజిస్ట్రార్ డావ వై. మల్లికార్జున రెడ్డి, అచార్య నాగార్జున విశ్వవిద్యాలయ హిస్టరీ ప్రొఫెసర్ ఎస్. మురళీ మోహన్, డీన్ ఆఫ్ అకడమిక్స్ డావ కె.గిరిబాబు, వివిఐటియూ పబ్లికేషన్ డివిజన్ సంధానకర్త మోదుగుల రవికృష్ణ హాజరయ్యారు.

## పారిశుద్ధ్య పనులపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి

- పారిశుద్ధ్య పనులు, పొలం మొక్కల తొలగింపు
- ఇన్చార్జ్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ షేక్ అబ్దుల్ ఖాదర్





**చిలకలూరిపేట, డిసెంబర్- 29 (లక్ష్యం న్యూస్ ):-**
పట్టణ ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని సూచనలు మేరకు, మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు ఆదేశాల ప్రకారం పట్టణంలోని పలు డివిజన్లలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. డివిజన్-1 పరిధిలో ఇన్చార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో సోమవారం విస్తృతంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. 37వ వార్డు పరిధిలోని పండరీపురం ఏరియా, పట్టణంలోని ఈస్ట్ క్రిస్టియన్ పేట, సుబ్బయ్య తోట, ఎన్టీఆర్ కాలనీ వంటి ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయించారు. అనంతరం దోమల నివారణకు గాను కాలువలపై ఆయిల్ స్ప్రేయింగ్ చేయించారు.అదేవిధంగా, 10వ వార్డు పరిధిలో పొలం మొక్కలు విపరీతంగా పెరిగిపోయాయని, వాటి వల్ల పాములు వస్తున్నాయని స్థానికుడు సుభాని చేసిన ఫిర్యాదుపై అధికారులు తక్షణమే స్పందించారు. ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అబ్దుల్ ఖాదర్ పర్యవేక్షణలో జెసిబి సాయంతో ఆ ప్రాంతంలోని పొలం మొక్కలను పూర్తిగా తొలగించారు. ఈ కార్యక్రమంలో 37వ వార్డు కౌన్సిలర్ పాములపాటి శివ కుమార్, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేరాలను గణనీయంగా నియంత్రించాం



**గుంటూరు డిసెంబర్ 29 (లక్ష్యం న్యూస్)**
జిల్లాలో ఈ ఏడాది నేరాల శాతం దాదాపు తగ్గినట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ వెల్లడించారు. ఈ ఏడాది క్రైమ్ వార్షిక నివేదికను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన సోమవారం విడుదల చేశారు .ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు .గత ఏడదితో పోల్చుకుంటే ఈ ఏడాది అన్ని రకాల నేరాల్లోనూ తగ్గుదల జరిగిందని చెప్పారు. మొత్తం గత ఏడాది 10,250 కేసులు నమోదు కాగా ఈ ఏడాది 8,897 కేసులు నమోదయాయని చెప్పారు. అలాగే 76 అత్యాచార ఘటనలు జరిగాయని ఎస్పీ తెలిపారు. గతంతో పోల్చితే ఆరు శాతం తగ్గిందని అన్నారు. ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ద్వారా గంజాయి తదితర మాదకద్రవ్యాల నివారణకు, అక్రమ బియ్యం రవాణా నియంత్రణకు, వివిధ నేర నియంత్రణలకు ఈ కమిటీ కృషిచేసి అనేక కేసులు నమోదు చేసిందని చెప్పారు. జలావ్యాప్తంగా 900 కు పైగా రౌడీ షీటర్లు ఉన్నారని వాళ్లలో 500 మంది క్రియాశీలకంగా ఉన్న రౌడీ షీటర్ల పై చర్యలు తీసుకున్నామని చెప్పారు. 11మంది నిరంతరం నేరాలకు పాల్పడే వ్యక్తులను పిడియాక్ట్ కింద రాజమండ్రి సెంట్రల్ జైలుకి తరలించామన్నారు.సైబర్ నేరాల శాతం కూడా తగ్గిందని చెప్పారు. సుమారు కోటి 42 లక్షల రూపాయలు రికవరీ చేసినట్లు ఎస్పీ వివరించారు. గంజాయి మాతకు ద్రవ్యాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టమన్నారు. హత్యల శాతాన్ని కూడా నియంత్రించామని చెప్పారు. తెనాలిలో వృద్ధుల హత్య కేసును చేదించామన్నారు. అలాగేకొలకలూరు లో ట్రాన్స్ జెండర్ హత్య కేసును చేదించామన్నారు. అలాగే పలు కీలక కేసులను సాంకేతిక పరిజ్ఞానంతో చేదించినట్లు ఎస్పీ వివరించారు. మొత్తం మీద గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది నేరాలను గణనీయంగా నియంత్రించామని వకుల్ జిందాల్ వివరించారు.

# చదువులో మర్మం గ్రహించే ప్రతి విద్యార్థి ఉత్తీర్ణులవుతారు



-పదో తరగతిలో ఈ ఏడాది నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యం -అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్
-ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చల్లపల్లి, ఘంటసాల, మోపిదేవి మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల టెన్త్ విద్యార్థులు 800మందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం



**చల్లపల్లి: డిసెంబర్ 29 లక్ష్యం న్యూస్**
చదువులో మర్మం గ్రహించే ప్రతి విద్యార్థి ఉత్తీర్ణులవుతారని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం చల్లపల్లిలోని చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో చల్లపల్లి, ఘంటసాల, మోపిదేవి మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతూ త్వరలో పబ్లిక్ పరీక్షలకు హాజరు అయ్యేందుకు సిద్ధం అవుతున్న 800మంది టెన్త్ విద్యార్థులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ పేదరిక నిర్మూలనకు విద్య మాత్రమే సాధనమన్నారు. ఈ ఏడాది నియోజకవర్గంలో పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని పిలుపునిచ్చారు. గత ఏడాది అత్యధికముగా 92శాతం మంది ఉత్తీర్ణులు అయ్యారని, ఈ ఏడాది ప్రతి విద్యార్థి పాస్ కావాలన్న ధ్యేయంతో నియోజకవర్గంలోని టెన్త్ విద్యార్థులకు సబ్జెక్ట్ నిపుణులతో ప్రత్యేక శిక్షణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన గొప్ప వ్యక్తులు గ్రామాల నుంచే వచ్చారని, విద్యార్థులు తమ గ్రామం నుంచి ఎదిగిన గొప్ప వ్యక్తుల గురించి తెలుసుకుని, వారి స్ఫూర్తితో ఎదగాలని సూచించారు. పేదరికాన్ని విద్యతో జయించి ప్రపంచ మేధావుల్లో ఒకరిగా ఖ్యాతి పొందిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్, చల్లపల్లిలో చదువుకున్న ప్రముఖ వైద్యులు కాకర్ల సుబ్బారావు, పెద్దకళ్లేపల్లిలో పుట్టిన యార్లగడ్డ గ్రామ కరణం కుమారుడు, జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య, మంగళాపురం పుట్టి పెరిగి, అంతర్జాతీయ శాంతి అవార్డులు అందుకున్న చంద్ర రాజేశ్వరరావు లాంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. భవిష్యత్తులో మన పేరు పాఠ్య పుస్తకాల్లో ఎక్కే స్థాయికి ఎదగాలనే ఆకాంక్షతో చదివితే ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ ఉత్తమ ఫలితాలు అందుకుంటారని తెలిపారు. సబ్జెక్ట్ నిపుణులతో శిక్షణ ఇచ్చి విద్యార్థులలో ప్రేరణ కలిగించేందుకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జిల్లా విద్యా శాఖ అధికారి యూవీ.సుబ్బారావు మాట్లాడుతూ ఈ ఏడాది కృష్ణాజిల్లా టెన్త్ ఫలితాల్లో స్టేట్ టాప్-5లో నిలిపే లక్ష్యంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని టెన్త్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాదుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సబ్జెక్టు నిపుణులు షాజా బేగం, కే.వాహిని, ఝాన్సీ లక్ష్మీభాయ్, టీ.శ్రీనివాసరావు, మల్లేశ్వరరావు, ఆర్.రత్నగిరి, యేసుపాదం, డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వర రావు విద్యార్థులకు తమ సబ్జెక్ట్



వారీగా శిక్షణ ఇచ్చి సందేహాలు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని అభినందించి సత్కరించారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఎమ్మెల్యేను ఎంఈఓలు ఘనంగా సత్కరించారు.నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోట విజయరాధిక, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఉప సర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ (నాని), ఎంఈఓలు జీ.ఎన్.బీ.గోపాల్, ఎన్.శివశంకర్, కందుల సుజాత, పీ.వెంకటేశ్వరరావు, మోమిన్, సనకా శ్రీకాంత్, ఆలా వెంకటరమణ, పంచాయతీ ఈఓ పీవీ మాధవేంద్రరావు, విశ్రాంత హెచ్ఎం జీవీ తాతారావు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, పీఈటీలు, సీఆర్పీలు పాల్గొన్నారు.

# భారీ పరిశ్రమగా సౌర విద్యుత్ - కలెక్టర్

**బాపట్ల బ్యూరో డిసెంబర్ 29 లక్ష్యం న్యూస్**
కేంద్రం సౌర విద్యుత్ ను భారీ పరిశ్రమగా రూపొందించనున్న తరుణంలో అవసరమైన స్థలాలను త్వరితగతిన కేటాయించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. వివిధ ప్రాజెక్టుల మంజూరు, నిర్మాణాలకు అవసరమైన భూ సేకరణ, భూమి కేటాయింపులపై రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్ లో హైబ్రిడ్ విధానంలో సమావేశం నిర్వహించారు. సౌర విద్యుత్ ఉత్పత్తి పరిశ్రమకు నిధులు సిద్ధంగా ఉన్నందున వేగంగా భూమి కేటాయించాలని కలెక్టర్ చెప్పారు. అద్దంకి నియోజకవర్గం కింద బల్లికురవ మండలంలో 768 ఎకరాలు, మిగిలినవి సంతమాగులూరు మండలంలో భూమి గుర్తించాలన్నారు. 400 మంది రైతుల నుంచి భూసేకరణ జరగాల్సిన ప్రక్రియ వేగంగా చేపట్టాలన్నారు. భూసేకరణ కొరకు రూ.120 కోట్ల నిధులు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. భూమి కేటాయిస్తే పనులు వేగంగా జరిగే అవకాశం ఉందన్నారు. ఉత్పత్తి రంగాలతోనే అభివృద్ధి వేగంగా సాగుతుందన్నారు. రైతులకు




నగదు చెల్లింపులు జరిగేలా దస్త్రాలను సిద్ధం చేయాలన్నారు. రైతులకు నష్టం లేకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.అలానే జాతీయ రహదారులు వేగంగా పూర్తయితే రవాణా రంగం మరింత మెరుగుపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఎన్ హెచ్ ఏ-167 ఏ, ఎన్ హెచ్ ఏ-544జి, ఎన్ హెచ్ ఏ-16, ఎన్ హెచ్ ఏ-216 రహదారులకు భూమి త్వరగా కేటాయించాలన్నారు. అలాగే భూములు ఇచ్చిన రైతులకు నష్టపరిహారం వేగంగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి భూమి సేకరణ చేయాలన్నారు. నల్లమడ కాల్వ



ఆధునికీకరణకు భూమి త్వరగా సేకరించాలన్నారు. భారత తీర ప్రాంత భద్రత కేంద్రానికి భూమి కేటాయింపులు వేగంగా పూర్తి చేయాలన్నారు. 46 హెల్త్ క్లినిక్ లకు అవసరమైన భూమి గుర్తించి సేకరించాలన్నారు. తద్వారా వేగంగా ఆరోగ్య కేంద్రాలు వేగంగా నిర్మించాలని అధికారులకు సూచించారు. సేకరణలో జాప్యం ఉండరాదని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన జర్నలిజం ఏపీయూడబ్ల్యూజే కె సాధ్యం.



◆ నూతనంగా ఎన్నిక కాబడిన ఏపీయూడబ్ల్యూజే చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ సభ్యులకు
◆శుభాకాంక్షలు తెలియజేసిన చిలకలూరిపేట పుర ప్రముఖులు మరియు ఉన్నతాధికారులు, సీనియర్ రాజకీయ నాయకులు, ప్రముఖ వ్యాపార వేత్తలు.

**చిలకలూరిపేట డిసెంబర్ - 29 (లక్ష్యం న్యూస్ ):-**
చిలకలూరిపేట ఏ.పీ.యూ.డబ్ల్యూ.జే చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని చిలకలూరిపేట పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో ఉన్నటువంటి రోటరీ క్లబ్ భవనంలో ఆదివారం సీనియర్ పాత్రికేయులు బాబుజీ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ నూతన కార్యవర్గ ఎన్నికకు ఏపీయూడబ్ల్యూజే ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ సభ్యులు, సీనియర్ పాత్రికేయులు పుల్లగూర.భక్తవత్సలరావు (99 టీవీ) మరియు షేక్.జిలాని (సాక్షి పత్రిక ఇంచార్జ్) ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారుడిగా బాపూజీ రావు (ఆంధ్రజ్యోతి ఇంచార్జ్), గౌరవ అధ్యక్షులుగా కాట్రు శ్రీనివాసరావు (సాక్షి), అధ్యక్షులుగా పావులూరి బ్రహ్మానందం (బుజ్జి) (ఆంధ్రజ్యోతి), కార్యదర్శిగా ఉప్పాల బాలు (టీవీ-9), కోశాధికారిగా చుక్కా విజయ్ కుమార్ (ప్రతినిధి దినపత్రిక), ఉపాధ్యక్షుడిగా పుల్లగూర ప్రసన్నకుమార్ (సూర్య ఇంచార్జ్), జాయింట్ సెక్రటరీగా దోరడ్ల మల్లిఖార్జునరావు (సూర్య పేపర్) లను క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారులు బాబూజీ రావు, స్టేట్ కౌన్సిల్ సభ్యులు భక్తవత్సలరావు, జిలానీలు మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గంలో విలువలతో కూడిన జర్నలిజాన్ని సమాజానికి అందిస్తున్న ఏకైక యూనియన్ ఒక్క ఏపీయూడబ్ల్యూజేకే సాధ్యమని వారు కొనియాడారు. ఏపీయూడబ్ల్యూజే చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ లో సీనియర్ పాత్రికేయులు ప్రముఖ దినపత్రిక మరియు టీవీ చానల్స్ లో ఎన్నో ఏళ్లుగా సేవలు అందిస్తూ సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యలను తీర్చడంలో ఏపీయూడబ్ల్యూజే చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ లో ఉన్న యూనియన్ జర్నలిస్టులకు మాత్రమే సాధ్యపడుతుందని వారు గర్వంగా తెలిపారు. ఇలాగే ఏపీయూడబ్ల్యూజే చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ మిత్రులు అందరూ ప్రజల సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు ప్రభుత్వం నుంచి అవినీతి రహిత పాలనను అందించేలా ఏపీయూడబ్ల్యూజే చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ యూనియన్ కట్టుబడి ఎండనక-వాననక, చలనక- వేడినక, పగలనక-రాత్రనక అహర్నిశలు శ్రమిస్తూ ఉంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు. అనంతరం సీనియర్ పాత్రికేయులు ఏపీయూడబ్ల్యూజే చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ సభ్యులు బాబుజీ రావు (ఆంధ్రజ్యోతి ఇన్చార్జ్), జిలాని (సాక్షి ఇంచార్జ్), మల్లికార్జునరావు (ఈనాడు ఇంచార్జ్), అబ్దుల్ సత్తార్ (ఆంధ్రప్రభ ఇంచార్జ్), విజయ్ కుమార్ (ఈనాడు టౌన్), వెంకటరాం ప్రసాద్ (ఆంధ్రప్రభ), సుదీర్ (సాక్షి టౌన్), అల్లాభక్షు (విశాలాంధ్ర), విజయ్ కుమార్ (ప్రతినిధి దినపత్రిక ఇంచార్జ్), శివ బాబు (రేపటి కోసం), వెంకట్ (సీఎం వాయిస్), మల్లికార్జున్ రావు ( ఈ టీవీ), శేషగిరిరావు ( సి.వి.ఆర్ న్యూస్ ), బాలు ( టీవీ9 ), జగదీష్ (టి.వి 5), మధు (6 టీవి), భక్తవత్సలరావు (99 టి. వి), కోటేశ్వరరావు ( ప్రైమ్ 9 టి.వి), మనోజ్ (స్వతంత్ర టీవీ), వాసు ( మహా న్యూస్ ), మురళీకృష్ణ ( హెచ్ఎం టీవీ ), ఫక్రుద్దీన్ ( మన్సబ్ టీవీ ), సత్యనారాయణ ( వై కే టి వి ), బుచ్చిబాబు ( సి సి టీవీ ), శ్రీనివాసరావు (సాక్షి నాదెండ్ల), నారాయణస్వామి (ఆంధ్రజ్యోతి నాదెండ్ల), వెంకట్రావు (ఆంధ్రప్రభ నాదెండ్ల), మస్తాన్ వల్లి (ప్రజాశక్తి నాదెండ్ల), ప్రసన్న కుమార్ (సూర్య ఇంచార్జ్), కిషోర్ (శ్రేష్ట భారతి నాదెండ్ల), నాగయ్య (వనిత నాదెండ్ల), హసన్ వలి (సాక్షి ఎడ్లపాడు), బ్రహ్మానందం (ఆంధ్రజ్యోతి ఎడ్లపాడు), వెంకట్రావు (ఈనాడు ఎడ్లపాడు) శ్రీధర్ (వార్త ఎడ్లపాడు), ఆరుమల్ల నాగచౌదరి (ఆంధ్రప్రభ ఎడ్లపాడు), మల్లికార్జున్ రావు (ఎన్డిపి సూర్య), వైవి రమేష్ (ఆంధ్రభూమి), రామారావు (ప్రజాశక్తి) శ్రీనివాసరావు (విశాలాంధ్ర), పోపూరి నాగచౌదరి (ఆంధ్రపత్రిక) ఇలా చిలకలూరిపేట నియోజకవర్గంలోని చిలకలూరిపేట అర్బన్, చిలకలూరిపేట రూరల్ మండలం, నాదెండ్ల మండలం, ఎడ్లపాడు మండలంలోని ప్రముఖ పాత్రికేయులు, మరియు స్టేట్ కౌన్సిల్ మెంబర్స్ భక్తవత్సలరావు, జిలాని మరియు ముఖ్య సలహాదారుడు బాబూజీ రావు నూతన ఏపీయూడబ్ల్యూజే చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.



## 50% రాయితీతో విద్యుత్ అదనపు లోడ్ని క్రమబద్ధీకరించుకోండి

## - ఏడీఈ రామయ్య

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
మాచర్ల సబ్ డివిజన్ పరిధిలో గృహ వినియోగదారులు 50% రాయితీతో వారి ఆదనపులోడిని క్రమబద్ధీకరించుకోవచ్చునని విద్యుత్ శాఖ ఏడిఈ రామయ్య తెలిపారు. ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకుంటే ప్రతి కిలో వాట్ పై 1000 రూపాయలు లబ్ధి పొందవచ్చని తెలిపారు వినియోగదారులు తమ సర్వీస్ నెంబర్తో తమ కార్యాలయానికి నేరుగా వచ్చి తగిన రుసుము చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ స్కీం ఈనెల 31వ తేదీ వరకు అమల్లో ఉంటుందని వినియోగదారులు గుర్తించాలని సూచించారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
మంగళవారం 30-12-2025

# గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట కార్యక్రమం.









**చిలకలూరిపేట డిసెంబర్ – 29 (లక్ష్యం న్యూస్)**
శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు టీడీపీ పట్టణ అధ్యక్ష,కార్యదర్సులుగుడ్ మార్నింగ్ చిలకలూరిపేట కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ఉదయం 6–30 గంటల నుంచి 8–30 గంటల వరకు జరిగిన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్,ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, 29వ వార్డులో క్లస్టర్,యూనిట్, అధ్యక్ష,కార్యదర్సులు,బూత్ కన్వీనర్లు,ముఖ్య నాయకులను కలుపుకొని పర్యటిస్తూ స్థానికంగా ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.వార్డులో కావలసిన రోడ్లు,డ్రైన్లు నోట్ చేసుకొని శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకువెళ్తామని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తోట బ్రహ్మస్వాములు, మౌలా బుడే, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జి మస్తాన్ వలి, కో క్లస్టర్ నందం చంద్ర, యూనిట్ ఇంచార్జి కరీముల్లా,వార్డ్ అధ్యక్షులు కరిముల్ల, ప్రధాన కార్యదర్శి కాలేషా, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు బ్యాంక్ బాజీ, బూత్ కన్వీనర్లు జున్ను బుడే, కరీముల్లా, కొఠారి వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్ వలి, రంజాన్ ఖాదర్సా, అల్లబక్షు 8వ క్లస్టర్ ఇంచార్జి ముల్లా కరీముల్లా, పట్టణ కమిటీ కార్యదర్శి ముస్తఫా, అజహారుద్దీన్, బైరా సతీష్, శ్రీకాంత్,అబ్దుల్లా,ఉమర్,బడే మియా, తదితరులు పాల్గొన్నారు

# అందమైన(అరకు)అడవి.





- భారీగా తరలివస్తున్న సందర్శకులు..
- ఆంధ్రా కశ్మీర్ కిటకిట..
- విశాఖ నగరం, మన్యానికి పోటెత్తిన పర్యాటకులు
- అరకు, అనంతగిరి, లంబసింగి వంటి ప్రాంతాల్లోని హోటళ్లు.. హరిత రిసార్ట్స్ ఫుల్!
- గతేడాదితో పోలిస్తే 25 శాతం అధికంగా రాక
- బెంగాల్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ నుంచి అత్యధిక పర్యాటకులు
- జనవరి రెండో వారం వరకూ హోటళ్లు, రిసార్టులు బుకింగ్ లు!
- రాబోయే కొత్త ఏడాదిలో కొత్త అధ్యయనం

**అరకు, డిసెంబర్ 29(లక్ష్యం న్యూస్)**
ప్రకృతి పరవశిస్తుంది.. జలపాతాల సోయగాలు నాట్యమాడుతున్నాయి. చుట్టూ పచ్చిక బయళ్లు.. అడవిలో కనిపించి మనకు అందాలు..కాలం మారుతోంది.. ఏడాది వీడ్కోలు పలకనుంది.. కానీ ఉమ్మడి విశాఖ అందం మాత్రం రెట్టింపవుతోంది. సముద్రపు అలల మధ్య కేరింతలు కొట్టేందుకు, మన్యం అడవుల్లో ప్రకృతిని పలకరించేందుకు పర్యాటకులు పోటెత్తుతున్నారు. ముందెన్నడూ లేని విధంగా పర్యాటక కేంద్రాలన్నీ సందర్శకులతో నిండిపోయాయి. ఎక్కడ చూసినా 'హౌస్‌ఫుల్' బోర్డులు కనిపిస్తున్నాయి. వాహనాల రద్దీ కారణంగా అరకు, పాడేరు ఘాట్ రోడ్లలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసులు ముందస్తు ఆంక్షలువిధించారు. ఉమ్మడి విశాఖ పర్యాటకంలో ఇదో కొత్త అధ్యాయంగా నిలువనుంది. ఇబ్బందులు లేకుండా చర్యలుఈ ఏడాది విశాఖకు పర్యాటకుల తాకిడి ఊహించిన దానికంటే ఎక్కువగా ఉంది. ప్రతి రోజూ 50 వేల మంది కంటే ఎక్కువ మంది విశాఖలోని పర్యాటక ప్రాంతాల్ని సందర్శిస్తున్నారు. విశాఖ నగరంతో పాటు అరకు, అనంతగిరి, లంబసింగి వంటి ప్రాంతాల్లోని మా పర్యాటక శాఖకు చెందిన అన్ని హోటళ్లు, హరిత రిసార్టులు వంద శాతం ఆక్యుపెన్సీతో నడుస్తున్నాయి. ముఖ్యంగా బెంగాల్, ఒడిశా రాష్ట్రాల నుంచి వచ్చే వారి సంఖ్య గణనీయంగా ఉంది. పర్యాటకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, వారికి మెరుగైన ఆతిథ్యం అందించేందుకు మా సిబ్బంది అదనపు సమయం పనిచేస్తూ తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

# న్యాయ వ్యాజ్య విధానం-2025పై..మంత్రి వర్గ ఉపసంఘం భేటి

(మొదటిపేజీ తరువాయి )
అనవసరమైన వ్యాజ్యాలను తగ్గించడానికి, కోర్టులపై అధిక భారాన్ని నివారించడానికి, పాలన సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి, పరిపాలనా స్థాయిలో వివిధ పద్ధతులను సమీక్షించి మంత్రుల సంఘం సూచనలు చేస్తుందని మంత్రి తెలిపారు.ముందస్తు కేసు నిర్వహణ ద్వారా అప్పీళ్లను న్యాయంగా దాఖలు చేయడానికి, విధానపరమైన జాప్యాలను తొలగించడానికి చర్యలను కూడా మంత్రుల సంఘం సూచిస్తుందని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ వివాద పరిష్కారాన్ని సమీక్షించడం, ప్రోత్సహించడం,లోక్ అదాలత్‌లను సంస్థాగతీకరించడం తదితర అంశాలపై కూడా పూర్తి స్థాయిలో దృష్టి సారించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. న్యాయశాఖ ను మరింత పటిష్టం చేసేందుకు ప్రణాళిక బద్ధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరుగుతుందని న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు.మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ తదుపరి జీవోఎం సమావేశం నాటికి ప్రభుత్వ శాఖల వారీగా పెండింగ్లో ఉన్న కేసుల వివరాలు తెప్పించాల్సిందిగా న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభా దేవికి సూచించారు. గుజరాత్, కర్ణాటక రాష్ట్రాల లిటిగేషన్ పాలసీ వివరాలు కూడా మంత్రివర్గ ఉప సంఘానికి తెలియ జేయాలని కార్యదర్శి ని ఆదేశించారు.

# రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ కు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్

(మొదటిపేజీ తరువాయి )
( ఆర్డీవో ), సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయం (డీఎస్పీ ) కొనసాగుతుందని మంత్రి సుభాష్ తెలిపారు. రెండు మండలాలతో పరిపాలన సౌలభ్యం కూడా మెరుగుపడుతుందని, ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ రెండు మండలాలతో కొనసాగడం రాష్ట్ర చరిత్రలో ఇదే ప్రథమం. ఏది ఏమైనప్పటికీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లకు మంత్రి వాసంశెట్టి సుభాష్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ ప్రజలకు ఇది పెద్ద శుభవార్త అని పేర్కొన్నారు.

# ఇ-క్యాబినెట్ సమావేశం..

(మొదటిపేజీ తరువాయి )
మిగిలిన 9 జిల్లాల్లో అంటే విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణ,గుంటూరు, పల్నాడు మరియు అనంతపురం జిల్లాల్లో ఎటు వంటి మార్పులు లేవన్నారు. గజిట్ జారీ చేసిన తదుపరి ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ఈ మార్పులు చేయడం జరిగింది. అవసరం ఉన్న చోట మండలాలు, డివిజన్లను ఏర్పాటు చేయడం జరిగింది. నూతనంగా రంపచోడవరం నియోజక వర్గాన్ని పోలవరం జిల్లాగా ఏర్పాటు చేయడం జరిగింది. పోలవరం గ్రామాన్ని అభివృద్ధి పర్చి రెవిన్యూ డివిజన్ గా భవిష్యత్తులో ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రజలకాంక్ష మేరకు గూడూరు లోని కోట, చిలకూరు, గూడూరు మూడు మండలాలను నెల్లూరులోకి తీసుకురావడం జరిగింది. క్రింద నున్న రెండు మండలాలను తిరుపతిలోకి తీసుకురావడం జరిగింది. సామర్లకోట మండలాన్ని పెద్దాపురంలోకి, మండపేటను రాజమండ్రిలోకి మార్చడం జరిగింది. పశ్చిమ గోదావరి జిల్లాలోని పెనుగొండను వాసవీ పెనుగొండగా మార్చడం జరిగింది. అద్దంక్కి నియోజక వర్గాన్ని బాపట్ల నుండి ప్రకాశం జిల్లాలోకి మరియు దర్శి నియోజక వర్గం మొత్తం అద్దంక్కి సబ్ డివిజన్ లో ఉంచుతూ ప్రకాశం జిల్లాలో ఉండే విధంగా మార్చడం జరిగింది. మార్కాపురం, కనిగిరి, ఎరగొండపాలెం, గిద్దలూరును కలిపి నూతనంగా మార్కాపురం జిల్లాగా ఏర్పాటు చేయడం జరిగింది. రైల్వేకోడూరును తిరుపతి జిల్లాలోకి, రాజంపేటను కడప జిల్లాలోకి మార్చే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. మదనపల్లి జిల్లాను ఏర్పాటు చేసే అంశంపై చర్చ జరిగింది. రాయచోటి నియోజక వర్గాన్ని ఒక జిల్లాగా ఏర్పాటు చేయలేము కాబట్టి, దాన్ని అన్నమయ్య జిల్లాలోనే ఉంచుతూ జిల్లా కేంద్రంగా మదనపల్లెను మార్చడం జరుగుచున్నది. బనగానిపల్లె ఒక సబ్ డివిజన్ గా ఏర్పాటు అవుతున్నది. అనకాపల్లి జిల్లాలోని అడ్డరోడ్డను ఒక సబ్ డివిజన్ గా ఏర్పాటు చేయడం జరుగుచున్నది. సిద్దవటం, ఒంటిమెట్టను కడపలోనే ఉండే విధంగా మరియు మడకసిరను రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేసే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆదోనిలో ఒక మండలం పెంచి ఆదోని–1 మరియు ఆదోని –2 అన ఏర్పాటు చేయడం జరిగింది. నూతనంగా ఏర్పాటు అవుతున్న పోలవరం, మార్కాపురం జిల్లాలను కలుపుకుని రాష్ట్రంలో మొత్తం 28 జిల్లాలు ఉంటాయి.జిల్లాల పునర్విభజనకు సంబందించి తే.27.11.2025 దీన గజట్ జారీచేసి, తే.27.12.2025 దీ వరకు అన్ని అభ్యంతరాలను స్వీకరించి చర్చించడం జరిగింది కాబట్టి, వెనువెంటనేనోటిఫికేషన్ ఇచ్చి మార్పులు అన్నీ 2025, డిసెంబర్ 31వ తేదీ నుండి ఆచరణలోకి వస్తాయన్నారు.

# ఘనంగా ఆక్స్ఫర్డ్ ఐఐటి స్కూల్ వార్షిక క్రీడా దినోత్సవం వేడుకలు:- డైరెక్టర్ మొహమ్మద్ అస్లాం

## ఖేలో ఆక్స్ఫర్డ్ - క్రీడలే ప్రాణం.




**చిలకలూరిపేట డిసెంబర్ – 29 (లక్ష్యం న్యూస్)**
పట్టణంలోని ఆక్స్ఫర్డ్ ఐఐటి స్కూల్ నందు కేలో ఆక్స్ఫర్డ్ – క్రీడలే ప్రాణం అనే ఒక వాక్యంతో వార్షిక క్రీడా దినోత్సవంను స్కూల్ డైరెక్టర్ మొహమ్మద్ అస్లాం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు విచ్చేసి క్రీడా రిబ్బన్ కట్ చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు శారీరక దృఢత్వం కూడా ముఖ్యమని వారు తెలిపారు. ప్రతి ఆట ఒక కొత్త పాఠం, ప్రతి అడుగు ఒక విజయం ఆరోగ్యం క్రీడల వల్ల శరీరం దృఢంగా ఉండటమే కాకుండా, మానసిక ఒత్తిడి తగ్గుతుంది. అని ఆయన తెలిపారు.నాయకత్వ లక్షణాలు ఒక జట్టుగా ఆడినప్పుడు నాయకత్వం మరియు సహకారం అలవడతాయి అని ఆయన అన్నారు.ఓటమిని స్వీకరించడంగెలుపును ఆస్వాదించడం మాత్రమే కాదు, ఓటమి నుండి నేర్చుకోవడం క్రీడల వల్ల సాధ్యమవుతుంది అని ఆయన తెలిపారు.ఏకాగ్రత ఆటలు విద్యార్థులలో ఏకాగ్రతనుమెరుగుపరుస్తాయి, ఇది చదువులో కూడా సహాయపడుతుంది అని ఆయన తెలిపారు. తదనంతరం ఆక్స్ఫర్డ్ ఐఐటి స్కూల్ డైరెక్టర్ అస్లాం మాట్లాడుతూ విద్యుత్ తో పాటు క్రీడల లో పాల్గొనడం చాలా ముఖ్యమని మా విద్యార్థులు నిరూపించారు అని ఆయన అన్నారు.క్రీడలు కేవలం గెలుపోటముల కోసం మాత్రమే కాదు, అవి మనలో క్రమశిక్షణను, పట్టుదలను మరియు జట్టుకృషిని పెంచుతాయి, మైదానంలో మనం నేర్చుకునే పాఠాలు జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి మనల్ని సిద్ధం చేస్తాయి అని ఆయన అన్నారు. కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం,విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధితునికి నిత్యావసర సరుకులు, రూ.6 వేల ఆర్థిక సాయం అందజేత

**మంగళగిరి డిసెంబర్ 29 ( లక్ష్యం న్యూస్)**
గత రెండున్నరేళ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితమైన ఓ బాధితునికి మంగళగిరి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు డోకిపర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చేయూతనందించారు.

**చేతులెత్తి మొక్కుతున్నా.. చేయూతనివ్వరూ..!**
శీర్షికన ఈనెల 19వ తేదీన ఓ దినపత్రిక టాబ్లాయిడ్ లో కథనం ప్రచురితమైన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఏపీ బీసీ సంక్షేమ సంఘం మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు డోకిపర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మిత్ర బృందం సోమవారం మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి కాజ లోని బాధితుడు మోదుగుల వెంకట్రావు నివాసానికి చేరుకొని పరామర్శించి నిత్యావసర సరుకులతో పాటు రూ.6వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు డోకిపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ... బాధితుడు వెంకట్రావు గత రెండున్నర సంవత్సరాల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితం కావడం ఎంతో బాధాకరమన్నారు. బాధితునికి తమ వంతు సాయంగా నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, రూ. ఆరు వేల ఆర్థిక సాయం అందజేయడం జరిగిందన్నారు. మరింతమంది మానవతావాదులు ముందుకు వచ్చి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. బాధితుడు వెంకట్రావుకు వికలాంగ పెన్షన్ మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బర్మా శ్రీనివాసరావు, నక్కా లక్ష్మణ్, మురుగుడు మదన్ మోహన్, మద్దాల రమేష్, చెన్నం శెట్టి సతీష్, షేక్ ఖైరుల్లా, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర ఆడబిడ్డ సుబ్బమ్మను పరమర్శించిన వడ్డెర కార్పొరేషన్ చైర్మన్



**కదిరి, డిసెంబర్ 29(లక్ష్యం న్యూస్)**
వడ్డెర ఆడ బిడ్డ సుబ్బమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మల్లె ఈశ్వర్ రావు వడ్డెరచైర్మన్ ఏపీ వడ్డెర కార్పొరేషన్...కదిరి నియోజకవర్గం తలుపుల మండలంలోని ఓబులరెడ్డిపల్లి గ్రామంలో వడ్డెర ఆడబిడ్డ సుబ్బమ్మ గారి ఇంటిలో గ్యాస్ సిలిండర్ పేలిన వార్త కుల బంధువులు కలిసి స్థానిక వడ్డెర్ల సమస్యను చైర్మన్ దృష్టికి తెచ్చారుచైర్మన్ వారి కుటుంబాన్ని ఈ రోజు పరామర్శించి,ఆర్థిక సాయం చేయడం జరిగినది....అనంతరం...కదిరి నియోజకవర్గం తలుపుల మండలం గరికవారిపల్లి గ్రామం వడ్డే లక్ష్మీనారాయణ ఇటీవల మరణించగా వారి కుటుంబానికి ఆర్థిక సాయశీ అందించరూ..ఈ కార్యక్రమంలో....వడ్డే వెంకట్ ఉమ్మడి అనంతపురం జిల్లాల గ్రంథాలయ చైర్మన్ శ్రీదేవి రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ పలువురు స్థానిక నాయకులు కుల బంధువులు పాల్గొన్నారు...

# సాంకేతికత ద్వారా తక్కువ ఖర్చుతో
# సమర్థవంతమైన పరిష్కారాలు

**– నీటి సమస్యలకు వినూత్న పరిష్కారాలే జల శక్తి హాక్ థాన్ లక్ష్యం**
**– ఎంపికైన ఉత్తమ ఆలోచనలకు**
**రూ. 1 లక్ష నుంచి రూ.1 కోటి వరకు ఆర్థిక సాయం**
**– ప్రతి నీటి బింధువు ను సంరక్షిద్దాం**
**– నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హైడ్రాలజీ డైరెక్టర్ డాక్టర్ వైఆర్ఎస్ రావు**

**విజయవాడ, తేదీ: (లక్ష్యం న్యూస్)**

జల సమస్యలకు పరిష్కారాలు కనుగొని నూతన సాంకేతికతతో నీటి నిర్వహణను మెరుగుపర్చడమే జల శక్తి హాక్ థాన్ – 2025 ముఖ్య ఉద్దేశ్యమని నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హైడ్రాలజీ డైరెక్టర్ డాక్టర్ వైఆర్ఎస్ రావు తెలిపారు. జలశక్తి మంత్రిత్వ శాఖ, డిపార్ట్మెంట్ ఆఫ్ వాటర్ రిసోర్సెస్, రివర్ డెవలప్మెంట్ మరియు రెజువనేషన్ ఆధ్వర్యంలో జల్ శక్తి హ్యాక్ థాన్ %–% 2025 పై ప్రాంతీయ అవగాహన కార్యక్రమాన్ని సోమవారం కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ ఆడిటోరియం లో నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హైడ్రాలజీ డైరెక్టర్ డాక్టర్ వైఆర్ఎస్ రావు హాజరై మాట్లాడుతూ.. మీరు నివసిస్తున్న ప్రాంతం లేదా మీ గ్రామంలో నీటి సమస్యలు ఏమైనా ఉంటే గుర్తించి సాధ్యమైన పరిష్కారాన్ని 10 లైన్లలో జల శక్తి మంత్రిత్వ శాఖ పోర్టల్ %ఎష్ఘుతీఫ్‌షఅ.ఎశీషీ.స్త్రశీజ.అఱ% లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. నీరు అనేది కేవలం శాస్త్రవేత్తలకు మాత్రమే పరిమితమైన అంశం కాదని, సామాన్య రైతు నుండి మేధావుల వరకు ప్రతి ఒక్కరికీ సంబంధించిన అంశంగా పేర్కొన్నారు. కోవిడ్ అనంతరం నీటి నాణ్యతలో వచ్చిన మార్పులు, మందుల వ్యర్థాలు మైక్రో ప్లాస్టిక్స్ వల్ల కలుగుతున్న కాలుష్యంపై అవగాహన పెంచుకోవాలన్నారు. సమాజ అవసరాలతో నేరుగా సంబంధం ఉన్న సివిల్ ఇంజనీర్లు సామాన్య ప్రజల సమస్యలను అర్థం చేసుకోవడంలో ముందుండాలన్నారు. తప్పు అయినా పర్వాలేదని విద్యార్థులు ఆలోచనలను పంచుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. సిగ్గు పడటం వల్ల అవకాశాలను కోల్పోతామని ఆయన తన సొంత అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. ఎంపికైన ఉత్తమ ఆలోచనలకు జల శక్తి మంత్రిత్వ శాఖ రూ. 1 లక్ష నుండి రూ. 1 కోటి వరకు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. వచ్చే ఐదేళ్ల పాటు నిరంతరంగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని డైరెక్టర్ డాక్టర్ వైఆర్ఎస్ రావు తెలియజేశారు.రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (%=+ూ%) సీఈవో ప్రఖర్ జైన్ మాట్లాడుతూ, అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన దేశంలో వనరులు, బడ్జెట్ పరిమితంగా ఉన్నప్పటికీ, సాంకేతికతతో ఆ లోటును భర్తీ చేయవచ్చున్నారు. తక్కువ ఖర్చుతో, పరిమిత మానవ వనరులతో కూడా ఖచ్చితమైన పరిష్కారాలను టెక్నాలజీ ద్వారా సాధించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థి దశలో చేసే ప్రాజెక్టులు కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా, సమాజంలోని వాస్తవ సమస్యలకు పరిష్కారాలుగా మారాలని ఆయన సూచించారు. అందుబాటులో ఉన్న భూగర్భ జలాలు, వర్షపాతం, రిజర్వాయర్ డేటాను ఉపయోగించి శాస్త్రీయ నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. నగరాల్లో సంభవించే వరదలు, అటవీ సంరక్షణ, విజయవాడ కనకదుర్గమ్మ గుడిలో రద్దీ నిర్వహణ, అలాగే శ్రీకాకుళం, చిత్తూరు జిల్లాల్లో మానవ జంతు సంఘర్షణ వంటి సమస్యలకు డ్రోన్లు, కెమెరాల వంటి ఆధునిక సాంకేతికతతో పరిష్కరించుకుని అభివృద్ధితో ముందుకెళ్లవచ్చున్నారు. ఆర్టీజీఎస్ వెబ్‌సైట్ లో ప్రస్తుతం దాదాపు 38 హ్యాక్ థాన్లు అందుబాటులో ఉన్నాయని, వరదలు, అటవీ సంరక్షణ, డేటా ఆధారిత నిర్ణయాల కోసం కొత్త ఆలోచనలు దేశానికి అవసరమన్నారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న వివిధ నీటి సమస్యలకు యువత వినూత్నమైన పరిష్కారాలు చూపాలని ప్రఖర్ జైన్ ఆశాభావం వ్యక్తం చేశారు. సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు రీజనల్ డైరెక్టర్ ఎన్. జ్యోతి కుమార్ మాట్లాడుతూ మన దేశాన్ని ఆకలి నుండి హరిత విప్లవం వైపు తీసుకెళ్లిన సివిల్ ఇంజనీర్లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఒకప్పుడు మనం నీటి వనరులను అభివృద్ధి చేసే పనిలో ఉండేవారమని, కానీ నేడు నీటిని మేనేజ్ చేయడం చాలా ముఖ్యం అన్నారు. ఎంపికైన ఉత్తమ ఆలోచనలకు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు.నేషనల్ ఎక్స్ పర్ట్ ఆన్ వాటర్, శానిటేషన్ %డ% హైజీన్ (మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి) ఎ. వరప్రసాద రావు మాట్లాడుతూ జాతి వికాసానికి నీరు ఎంత ముఖ్యమో మనిషి వికాసానికి విజ్ఞానం అంత అవసరమన్నారు. స్థానిక జలవనరులపై అవగాహనతో డేటా ఆధారిత ప్రణాళికలు రూపొందించాలని విద్యార్థులకు సూచించారు. సైంటిస్ట్ డా. ఎస్వీ విజయ్ కుమార్ స్వాగతోపన్యాసం చేస్తూ వికసిత్ భారత్%–%2047 లక్ష్యంగా దేశం ఎదుర్కొంటున్న వరదలు, కరువు, భూగర్భ జలాల తగ్గుదల, నీటి నాణ్యత వంటి సమస్యలకు యువత నుంచి వినూత్న సాంకేతిక పరిష్కారాలను కనుగొనడమే హ్యాక్ థాన్ – 2025 ప్రధాన ఉద్దేశ్యమన్నారు.. వరదల నిర్వహణ, కరువు నివారణ, భూగర్భ జలాల పెంపు, నీటి నాణ్యత మెరుగుదల అంశాలపై విద్యార్థులు తమ ఆలోచనలను bharatwin.mowr.gov.in అనే వెబ్ సైట్ ద్వారా సమర్పించవచ్చని పేర్కొన్నారు.కార్యక్రమంలో సిద్దార్థ అకడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ ఛాన్సలర్ పి. వెంకటేశ్వరరావు, భూగర్భవనరుల శాఖ అధికారులు, కళాశాల విద్యార్థులు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన అధికారులు, ఇంజనీర్లు, విద్యావేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కదిరి వడ్డెర సమస్యలు చైర్మన్ దృష్టికి



**కదిరి, డిసెంబర్ 29,(లక్ష్యం న్యూస్)**

కదిరి నియోజకవర్గంతలుపుల మండలంలోని ఓబులరెడ్డిపల్లి గ్రామంలో...వడ్డెర కుల బంధువులు అందరూ ఒకచోట చేరి,సమావేశం అయ్యి స్థానికంగా కులంలో జరుతున్న సమస్యలను చైర్మన్ గారి ద్రుష్టి కి తీసుకెళ్లారు... చైర్మెన్ గారు సమస్యలుగౌ “ ప్రజా ప్రతినిధుల దృష్టి కి తీసుకెళ్లి వారితో మాట్లాడి సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా కృషి చేస్తానని తెలిపారు...అనంతరం చైర్మన్ లను స్థానిక నాయకులు సత్కరించారు...ఈ కార్యక్రమంలో....వడ్డే వెంకట్ ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీదేవి రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ పలువురు స్థానిక నాయకులు కుల బంధువులు పాల్గొన్నారు..

# వైసీపీ నేతల అక్రమాలపై గ్రీవెన్స్ లో ఫిర్యాదు





**– జిరాయితీ భూమి కబ్జాకు యత్నం.. న్యాయం చేయాలంటూ విజ్ఞప్తి**
**– కోసువారిపల్లిలో వైసీపీ నాయకుడి భూ దందా**
**– వారసత్వ భూమిపై కన్నేసిన వైసీపీ నేత.. డాక్యుమెంట్ల పేరుతో అడవుల్లోకి పిలిపించి బెదిరింపులు**
**– అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు**
**– గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు, ఏపీ అగ్రికల్చరల్ మిషన్ వైస్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాసరెడ్డి**

మంగళగిరి (లక్ష్యం న్యూస్)

అన్నమయ్య జిల్లా పీలేరు మండలం తలుపుల గ్రామానికి చెందిన సుధీర్ నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం. 573లో 9.98 సెంట్ల భూమి తమ కుటుంబానికి ఉంది. తమ పెదనాన్న గారు వారి అవసరాలకోసం 4.9 సెంట్ల భూమిని కొందరు నాగులబ్బ కుమారులు (వెంకటరమణ, జనార్ధన, చంద్రశేఖర, మరొకరికి విక్రయించారు. అయితే వారు తమకు ఇచ్చినవి కాకుండా 1.60 సెంట్లు తమ భూమిని ఆక్రమించారు. తాము తహసీల్దార్ ద్వారా సర్వే చేయించగా 1.60 సెంట్ల అదనపు భూమి ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. అయినప్పటికీ వారు భూమిని ఇవ్వడంలో నిరాకరిస్తున్నారు. ఈ వ్యక్తులు వైసీపీ పార్టీ నాయకులు కావడం వలన గత 5 సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని నేతలు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు, ఏపీ అగ్రికల్చరల్ మిషన్ వైస్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాసరెడ్డిలకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు. విశాఖపట్నంకు చెందిన చంద్రశేఖర్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. శ్రీకాకుళం జిల్లా పొన్నం రెవిన్యూ గ్రామంలో సర్వే నెం. 121%–%4లోని జిరాయితీ మెట్టు భూమిపై కోర్టు తీర్పు మేరకు 10-09-2023న రిజిస్ట్రేషన్ జరిగి, రెవిన్యూ రికార్డులు తమ పేరున ఉన్నాయి. అయినప్పటికీ భూమికి సంబంధం లేని గంటా ఉపేంద్ర, అతని అనుచరులైన వైసీపీ నేతలు నీలంశెట్టి రామకృష్ణ (సర్పంచ్), రావాడ మోహన రావు (ఎంపీటీసీ) అక్రమంగా జోక్యం చేసుకుంటున్నారు. కావునా వారిపై చర్యలు తీసుకోని అక్రమ కబ్జా ప్రయత్నాలను నిలిపివేసి తమకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని కోరారు.అన్నమయ్య జిల్లా తంబళ్ళపల్లె మండలం కోసువారిపల్లి గ్రామానికి చెందిన ఆనంద్ రెడ్డి, యం. మురళి మోహన్ రెడ్డి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. గ్రామంలోని సర్వే నెం. 436, 436/హెచ్ (1.46 ఎకరాలు) ప్రభుత్వ గయాలు భూమి, ఇది తరతరాలుగా గ్రామస్తుల అవసరాలకు ఉపయోగపడుతోంది. అయితే గ్రామానికి చెందిన వైసీపీ నేత పూస గౌరిశంకర్ రెడ్డి ఈ భూమిని అక్రమంగా తన ఖాతాలో ఎక్కించుకుని భూమి తనదేనంటూ గ్రామస్తులను బెదిరిస్తున్నాడు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరాడు.


కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం వగరూరు గ్రామానికి చెందిన కురువ శివరాముడు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ%ొా% తమకు వారసత్వంగా సంక్రమించిన పొలాన్ని తమ చిన్నాన మోసపూరితంగా తండ్రితో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ఈ వివాదంపై తాము నలుగురు అన్నదమ్ములు ఆదోని సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో విభాగాల కేసు (%ూ.ా.చీశీ%.77/2022) దాఖలు చేయగా కేసు ప్రస్తుతం పెండింగ్‌లో ఉంది. ఈ సందర్భంలో ఆదోని మండలం ఇస్వి గ్రామానికి చెందిన వైసీపీ నేత ఎస్. సురేందర్ రెడ్డి కోర్టు డాక్యుమెంట్లు అవసరమని చెప్పి 15-11-2022న మోసపూరితంగా ఎమ్మిగనూరుకు పిలిపించి, బనవాసి అడవుల్లో ఖాళీ అగ్రిమెంట్ పేపర్లపై సంతకాలు చేయించుకొని ఫోటోలు తీసుకున్నాడు. అనంతరం ఆ పత్రాలు తిరిగి ఇవ్వమని అడిగితే ఆస్తి దక్కదని, ప్రాణహాని చేస్తానని బెదిరించాడు. పెద్ద రాజకీయ నాయకుల పరిచయాలు ఉన్నాయని చెప్పి భయపెట్టి తమ ఆస్తిని కబ్జా చేయాలనే దురుద్దేశంతో ఈ కుట్ర చేశాడు. కావునా వారిపై చర్యలు తీసుకోని, సంబంధిత వ్యక్తిపై తగు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన దుర్గ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. మైలవరం మండలం చంద్రగూడెం గ్రామం హారిన్య గార్డెన్స్%–%1 వెంచర్‌లోని ప్లాటు నెం.3 (ఎ.0%–%11 సెంట్లు)ను దస్తావేజు నెం.7032/2022, తేది 08-12-2022 ద్వారా శుభశ్రీ డెవలపర్స్ అధినేత పి. నాగేష్ తన పేరున రిజిస్ట్రేషన్ చేయించారు. అయితే రిజిస్ట్రేషన్ జరిగి మూడు సంవత్సరాలు గడిచినా భూమిని తనకు అప్పగించకపోవడంతో పాటు, మల్లె సాగు చేసి వస్తున్న ఆదాయాన్ని వారే అనుభవిస్తున్నారు.తరువాత విచారణలో అదే భూమిని మరొకరికి డబుల్ రిజిస్ట్రేషన్ చేశారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినా సరైన న్యాయం జరగలేదు. శుభశ్రీ డెవలపర్స్ అధినేత పి. నాగేష్, వారి పార్టనర్లు తమని మోసం చేశారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన మేరీ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..7వ డివిజన్ పరిధిలోని స్థిర ఆస్తిలో ఆరుగురు అన్నదమ్ములకు చట్టబద్ధంగా వాటాలు ఉండగా ప్రతి ఒక్కరికి 18 1/2 గజాల భూమి వాటాగా వచ్చింది. అయితే తమ పెద్దమ్మ వారు వైసీపీ కార్యకర్తలు పరస కృష్ణకు డబ్బులు ఇచ్చి, తమ వాటా భూమిలో అక్రమంగా పునాదులు తవ్వుతూ ఆక్రమణకు ప్రయత్నిస్తున్నారు. విషయం ప్రశ్నించగా “మీకు దిక్కు ఉన్న చోట చెప్పుకోండి” అంటూ బెదిరింపులకు దిగుతున్నారు. కావునా వారిపై చర్యలు తీసుకోని అక్రమ నిర్మాణాలను నిలిపివేసి తమ భూమిని అప్పగించి న్యాయం చేయాలని కోరారు.అన్నమయ్య జిల్లా తంబళ్ళపల్లి మండలం కాసులారిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం. 143/1లో మొత్తం 2.97 సెంట్ల భూమి ఉంది. ఈ భూమిలో జగనన్న కాలనీ కోసం ప్రభుత్వం కొంత భాగం కొనుగోలు చేసినప్పటికీ ఆ భూమి ఇళ్ల నిర్మాణానికి అనుకూలం కానిది కావడంతో ఇప్పటివరకు ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదు.ఈ నేపథ్యంలో 800 కుటుంబాలు తీవ్ర నివాస సమస్యను ఎదుర్కొంటున్నాయి. కావున జగనన్న కాలనీకి నిరుపయోగంగా ఉన్న ఈ భూమికి ప్రత్యామ్నాయంగా అనుకూలమైన స్థలంలో ఇళ్ల స్థలాలు మంజూరు చేసి తమకు న్యాయం చేయాలని కోరాడు.

పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం ఉన్నవ గ్రామానికి చెందిన హనుమంతరావు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెం. 79లో తమ కుటుంబానికి గత 100 సంవత్సరాలుగా చెందిన భూమి డాక్యుమెంట్ నెం.1562/1926, విస్తీర్ణం 2.60 ఎకరాలు ఉంది. మేకల వాగు అభివృద్ధి కోసం 1986 భూసేకరణ నెం.7/96 (31-03-1996) ప్రకారం 4 సెంట్లు మాత్రమే సేకరించగా మిగిలిన 2.56 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు తప్పుగా 22–%ూ% నిషేధిత జాబితాలో చేర్చి వెబ్‌ల్యాండ్ నుంచి తొలగించారు. ఈ తప్పిదం వల్ల తన భూమిని కోల్పోయాను. పలుమార్లు జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, తహశీల్దారులను కలిసి అర్జీలు ఇచ్చినా సమస్య పరిష్కారం కాలేదు. కావున ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని,తమ భూమిని 22–%ూ% జాబితా నుంచి తొలగించి వెబ్‌ల్యాండ్‌లో పునఃనమోదు చేసి న్యాయం చేయాలని కోరారు.వై.యస్. ఆర్. కడప జిల్లా యర్రగుంట్లకు చెందిన ప్రతాప్ రెడ్డి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెం. 640/3 (విస్తీర్ణం ఎ.0.30 సెంట్లు) తమ కుటుంబానికి వారసత్వంగా వచ్చిన భూమి కలదు. ఈ భూమిపై తనకు, తన తమ్ముడు శివశంకర్ రెడ్డికి సమాన హక్కులు ఉండగా, రెవెన్యూ అధికారులు తమ అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోకుండా పిల్లిగోయిల గంగమ్మ పేరున 18-03-2021న టైటిల్ డీడ్, 1-బి, అడంగల్ జారీ చేశారు. ఈ విషయమై కడప జిల్లా కలెక్టర్ గారి సమక్షంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికల్లో నాలుగు సార్లు వినతులు ఇచ్చినా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన గంగమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సీలింగ్ యాక్ట్ కింద తమ భర్తకు 2.40 ఎకరాల భూమికి డి%–%పట్టా మంజూరు అయింది. అయితే తాము నివాసం మారడంతో ఆధార పత్రాలు కోల్పోవడం జరిగింది. 1999లో భర్త మృతి చెందడంతో నలుగురు సంతానంతో జీవనాధారం కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని వెంకటాచలం, చాకలి నభిరాజు అనే వ్యక్తులు రాజకీయ ప్రభావంతో తమ భూమిపై అక్రమంగా పట్టాలు చేయించుకుని, తమని బెదిరిస్తూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్ లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

# ప్రపంచంలో రెండో అతిపెద్ద
# మొబైల్ తయారీ దేశంగా భారత్




**న్యూఢిల్లీ, డిసెంబర్ 29(లక్ష్యం న్యూస్)**

ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ తయారీ దేశంగా భారత్ అవతరించిందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. గత 11 ఏళ్లలో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి ఆరు రెట్లు, ఎగుమతులు ఎనిమిది రెట్లు పెరిగాయన్నారు. పీఎల్ఎస్ఐ (PLI) పథకం ద్వారా రూ.13,475 కోట్ల పెట్టుబడులు రాగా, సుమారు 25 లక్షల ఉద్యోగాల కల్పన జరిగిందన్నారు. సెమీకండక్టర్ రంగంలోనూ భారత్ వేగంగా పురోగమిస్తోందని, ‘మేక్ ఇన్ ఇండియా‘ అద్భుత ఫలితాలను ఇస్తోందని పేర్కొన్నారు.

## “ప్రజల సేవలో ప్రభుత్వం” కార్యక్రమంలో
# ప్రతీ ఒక్కరూ పాల్గొన్నాలి.

**వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్**
**అమరావతి, డిసెంబర్ 29 (లక్ష్యం న్యూస్)**

రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సమర్థవంతమైన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్నికల హామీలన్నీ వేగంగా అమలు చేశామని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఎన్డీయే సర్కార్ సహకారంతో రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కొత్తగా నియమించిన పార్లమెంటరీ స్థాయి అధ్యక్షులతో టెలి కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు రేపు, ఎల్లుండి ప్రతీ ఒక్క నాయకులు ప్రజలు వద్దకు వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను నాయకులందరికీ తెలియజేశారు. తల్లికి వందనం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం చేశామన్నారు. సుమారు రూ.10,090 కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. స్త్రీ శక్తి ద్వారా మహిళలకు ప్రయాణ భారం తగ్గించామన్నారు. అలాగే దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. అన్నదాత సుఖీభవ ద్వారా 46 లక్షల మంది రైతులకు... రూ.6,310 కోట్లు రైతుల ఖాతాలో జమా చేసినట్లు పేర్కొన్నారు. దీపం పథకం కింద ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు కింద రూ.50,000 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. అలాగే మత్స కారులు, ఆటో డ్రైవర్లు, నేతన్నల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేసినట్లు వెల్లడించారు. ఇప్పటికే డీఎస్సీ, కానిస్టేబులు పోస్టులు భర్తీ చేశామన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ‘స్వర్ణాంధ్ర– స్వచ్ఛాంధ్ర’ తో డోర్ టు డోర్ చెత్త సేకరణ కార్యక్రమం చేస్తున్నామన్నారు. రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు, మరో రూ.3,000 కోట్లతో రహదారుల నిర్మాణం చేశామన్నారు. అవకాశాలను భట్టి అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీ అందరికీ అన్ని అవకాశాలు కల్పిస్తుందని.. అందరూ ఉత్సాహంగా పని చేయాలని కోరారు. “ప్రజల సేవలో ప్రభుత్వం” కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొన్నాలని సూచించారు. మై టీడీపీ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రభుత్వ పనితీరును తెలుసుకోవాలని పేర్కొన్నారు.

**విధ్వంసం నుంచి వికాసం దిశగా రాష్ట్రం పరుగులు**

టెలి కాన్ఫరెన్స్ లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియాల్సిన అవసరం నాయకులపై ఉందని అభిప్రాయపడ్డారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అగమ్యగోచరంగా మారిందన్నారు. విధ్వంసం నుంచి వికాసం దిశగా రాష్ట్రం పరుగులు పెడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమం – అభివృద్ధి రెండు కళ్లతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు తీసుకెళ్తున్నట్లు వివరించారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO